# కర్నూలు | నంద్యాల
# వార్త

6 ఆగస్టు, 2024 మంగళవారం పేజీలు 4


## ఇన్‌ఫ్లో మూడు లక్షలు.. అవుట్ ఫ్లో మూడు లక్షలు



**శ్రీశైలంప్రాజెక్టు, ఆగస్టు05, ప్రభాతవార్త** శ్రీశైలం రిజర్వయర్‌కు ఎగువ పరివాహక ప్రాంతాల నుండి మూడు లక్షలు ఇన్‌ఫ్లో వస్తుండడంతో అదే క్రమంలో అవుట్‌ఫ్లో కూడా మూడు లక్షలు శ్రీశైలం డ్యాం ఇంజనీర్లు నీటిని విడుదల చేయడం జరుగుతుంది. ఈక్రమంలో శ్రీశైలం రిజర్వయర్ నీటిమట్టం సోమవారం సాయంత్రం 6గంటల సమయానికి 883.00అడుగులుగా ఉండగా నీటినిల్వ సామర్థ్యం 204.7889 టియంసిలుగా నమొదు అయింది. ఎగువ జూరాల నుండి స్పిల్‌వే ద్వారా 2,47,204 క్యూసెక్కులు, విద్యుత్‌ఉత్పత్తి ద్వారా 22,710 క్యూసెక్కులు, సుంకేసుల నుండి 99,153 క్యూసెక్కు నీరు, మొత్తం శ్రీశైలం జలాశయంకు ఇన్‌ఫ్లోగా 3,69,067 క్యూసెక్కుల నీరు వచ్చిచేరుతుంది. ఈక్రమంలోనే శ్రీశైలం డ్యాం 10 రెడియల్ క్రస్ట్‌గేట్లను ఒకొక్క క్రస్ట్‌గేటు 12 అడుగుల ఎత్తుమేరకు తెరచి స్పిల్‌వే గుండా 3,10,840 క్యూసెక్యూల నీటిని, కుడిగట్టు విద్యుత్ కే ంద్రంలో ఉత్పత్తి అనంతరం 26,481 క్యూసెక్కుల నీరు, ఎడమగట్టు విద్యుత్ కేంద్రంలో ఉత్పత్తి అనంతరం 37,857 క్యూసెక్కుల నీరు దిగువకు విడుదల చేయడం జరుగుతుంది. ఇన్‌ఫ్లోను అంచనవేస్తు ఇంజనీర్లు డ్యాం క్రస్ట్‌గేట్ల ఎత్తును, తగ్గింపును చేయడం జరుగుతుంది.

# అధికారులే కాదు.. అటెండర్లు కూడా రాలేదు..!

- ప్రజా సమస్యల పరిష్కార వేదిక నవ్వులపాలు
- కొన్ని డిపార్టుమెంట్ల నుంచి ఒక్క ఉద్యోగి కూడా హాజరు కాలేదు
- గత సోమవారం కలెక్టర్ ఆదేశాలకు స్పందన ఇదేనా..?
- ఫిర్యాదుదారున్ని కింద కూర్చోబెట్టి అధికారజులుం... ప్రదర్శించిన ఓ అధికారి



**ప్రజా సమస్యల పరిష్కార వేదిక ర్రాష ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమం. ఇందులో పేద ప్రజల సమస్యలపై అధికారులు స్పందించి వారి సమస్యలు తీర్చాల్సి ఉంది. అయితే కర్నూలు జిల్లాలో ఆ కార్యక్రమం పట్ల వివిధ ప్రభుత్వ విభాగాల అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. గత కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేసినప్పటికీ... అధికారుల తీరులో మార్పు రాలేదు. తాజా కార్యక్రమంలో కొన్ని విభాగాలకు చెందిన అధికారులే కాదు... సిబ్బంది కానీ... చివరకు అటెండర్లు కూడా హాజరు కాలేదు. దీంతో బాధితులకు ఏం సమాధానం చెప్పాలో తెలియక స్టేజిపై ఉన్న డిప్యూటీ కలెక్టర్లు తెల్ల ముఖాలు వేశారు. ఒక కీలకమైన కార్యక్రమంలోనే ఈ పరిస్థితి ఉంటే ఇతర కార్యక్రమాల పరిస్థితి ఏమిటీ అనే ప్రశ్న విన్పిస్తోంది..!**

**కర్నూలు, ఆగస్టు 5, ప్రభాతవార్త :** జిల్లా కేంద్రంలో ప్రతి సోమవారం జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం అబాసుపాలవుతుంది. గతంలో కొన్ని ప్రభుత్వ విభాగాలకు చెందిన అధికారులు హాజరుకాకుండా వారి సిబ్బందిని కార్యక్రమానికి పంపేవారు. ఆ విషయంపై ఆగ్రహించిన కలెక్టర్.. ఖచ్చితంగా హెచ్‌ఓడీలు హాజరు కావాలని... అలా కాని పక్షంలో కింది స్థాయి ఉద్యోగులను కాకుండా అటెండర్ను పంపొచ్చు కదా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన ఆగ్రహానికి స్పందనగా...

• వివరాలు 2లో



**ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో అర్జీదారుల పట్ల అధికారులు సానుకూలంగా స్పందించాల్సిన అవసరం ఉంది. అయితే డ్వామా విభాగానికి చెందిన ఒక అధికారి స్పందన కార్యక్రమంలో ప్రవర్తించిన తీరు విమర్శల మయమైంది. ఆయన కుర్చీలో కూర్చుని అర్జీదారును కింద మోకాళ్లపై కూర్చోబెట్టుకుని నింపాదిగా... అధికార దర్పంతో మాట్లాడసాగారు. అక్కడే ఉన్నవారు చాలాసేపు ఆ విషయాన్ని గమనించి.. చివరకు వెళ్లి ఫోటో తీశారు. బాధితుని అవసరంపై సానుభూతి చూపించాల్సిన అధికారులు అధికారదర్పం చూపిస్తే ఇలానే ఉంటుంది. ఇదేనా ప్రజల సమస్యలను పరిష్కరించే వేదిక...?**

## గోసేవ ఎంతో.. గొప్పది..!

- రాష్ట్ర పరిశ్రమలు, ఫుడ్‌ప్రాసెసింగ్‌శాఖ మంత్రి టీజీ భరత్
- గోమాత సన్నిధిలో జన్మదిన వేడుకలు జరుపుకున్న మంత్రి టీజీ

**కర్నూలు హాస్పిటల్, ఆగష్టు 5, ప్రభాతవార్త:** గోమాతకు సేవ చేస్తే అంతా మంచి జరుగుతుందని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్య ఫుడ్‌ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ చెప్పారు. కర్నూలు నగర శివారులోని డోన్ రోడ్డులో గాయత్రి సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గాయత్రీ గోశాలలో మంత్రి టీజీ భరత్ జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. తన తండ్రి మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్‌తో పాటు కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. ఆ తర్వాత చండీ హోమం, ఆయుష్ హోమం చేశారు. అనంతరం గోవులకు గ్రాసం పెట్టారు. ఈసందర్భంగా టీజీ భరత్ మాట్లాడుతూ జన్మదిన వేడుకలు ఇతర శుభకార్యాల సమయంలో గోసేవ చేయడం అలవాటు చేసుకోవాలని చెప్పారు, గోవుకి ప్రదక్షిణం చేస్తే సాక్షాత్తు 33 కోట్ల దేవతలకు ప్రదక్షిణం చేసినట్లేనని పురాణాలు చెబుతున్నాని తెలిపారు. గోసేవ చేయడం వల్ల ఎన్నో జన్మల పాపాలు నశిస్తాయన్నారు. పవిత్రమైన గోశాలను ప్రతిఒక్కరు సందర్శించాలని మంత్రి టీజీ పిలుపునిచ్చారు. అంతకు ముందు మంత్రి నివాసంలో టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు, సోమిశెట్టి నవీన్ తదితరులు ఆయన్ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.



## బాలికల హాస్టల్‌లో.. విధ్యార్థిని ఆత్మహత్య..!

- ఫ్యాన్‌కు ఉరివేసుకున్న విధ్యార్థిని
- సంఘటనా స్థలాన్ని పరిశీలించిన సబ్‌కలెక్టర్, డిఎస్‌పి,డిఈఓ
- అధికారులు,పాలకుల నిర్లక్ష్యమే కారణమా



**రచ్చుమర్రి(మంత్రాలయం), ఆగస్టు 5, ప్రభాతవార్త:** మంత్రాలయం మండలం మాధవరం పోలిస్ స్టేషన్ పరిధిలోని రచ్చుమర్రి గ్రామ సమీపంలో ఉన్నఏపి మోడల్‌స్కూల్ బాలికల హాస్టల్‌లో ఓ విధ్యార్థిని ఆత్మహత్య చేసుకున్న సంఘటన సోమవారం చోటు చేసుకుంది. వివరాల మేరకు మండల పరిధిలోని సుంకేశ్వరి గ్రామానికి చెందిన కురువ గుండప్ప, గుండమ్మల కుమార్తె అయిన కురువ పార్వతి(15) బాలికల హాస్టల్‌లో 10వ తరగతి చదువుతోంది. విధ్యార్థిని తల్లిదండ్రులు హైదరాబాద్‌కు వలసవెళ్ళి జీవనం సాగిస్తున్నారు. అయితే విధ్యార్థిని ఆదివారం రాత్రివరకు చదువుకున్నట్లు అధికారులు తెలియజేశారు. ఏమి జరిగిందో తెలియదు తనగదిలో ఉన్న ఫ్యాన్‌కు చున్నీతో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిసింది. ఉదయం వెళ్ళిచూడగా అప్పటికే విధ్యార్థిని మృతిచెందినట్లు అధికారులు గుర్తించారు. సమాచారం తెలుసుకున్న మాధవరం పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని ఆత్మహత్యకు గల కారణాలను గుర్తించడానికి ప్రయత్నించారు. ఇంఛార్జ్ డిఎస్‌పి శివనారాయణ స్వామి ఆధ్వర్యంలో పోలీసులు పూర్తి వివరాలు సేకరించారు. అదేవిధంగా డిఈఓ శామ్యూల్, సబ్‌కలెక్టర్ శివనారాయణశర్మ సంఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. విధ్యార్థి ని మృతిక కారణమైన అధికారులపై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్‌ఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళన చేశారు. తల్లిదండ్రులను వదిలి ఉండలేక జీవితంపై విరక్తిచెంది విధ్యార్థిని ఆత్మహత్య చేసుకున్నట్లు ప్రాథమికంగా నిర్ధారణకు వచ్చినట్లు తెలిసింది. హాస్టల్‌కు ప్రహారీగోడ నిర్మించకపోవడం, హాస్టల్‌లో సిసి కెమెరాలు లేకపోవడం కూడా ఈ సంఘటనకు ఓ కారణంగా చెప్పవచ్చని గ్రామస్తులు తెలియజేశారు. అధికారులు, పాలకుల నిర్లక్ష్యంతోనే ఇటువంటి సంఘటనలు జరుగుతాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. మృతిచెందిన విధ్యార్థిని కుటుంబాన్ని అన్నివిధాలా ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## గుత్తేదారునిపై ఇంజనీర్లుకు.. అంతప్రేమేందుకో..?

### ప్రభాతవార్త కథనంకు స్పందన



**శ్రీశైలంప్రాజెక్టు, ఆగస్టు05, ప్రభాతవార్త :** శ్రీశైల మహాపుణ్యక్షేత్రంలో నక్షత్రవనం పనుల్లో నాణ్యతకు తూట్లు, అసంపూర్తి పనులు అనే కథనం సోమవారంనాడు ప్రభాతవార్త ప్రచురించిన సంగతి పాఠకులకు విధితమే. ఈక్రమంలోనే సోమవారంనాడు నక్షత్రవనం పనుల్లో దేవస్థానంకు చెందిన జేసిపిని పెట్టి పనులు నిర్వహించడం ఆశ్చర్యానికి గురిచేసింది. ప్రబావార్త కథనం ప్రచురణ అనంతరం అసంపూర్తి పనులు, నాణ్యతకు తీలోదాకాలు ఇచ్చిన వాటిని చకచక చక్కబేట్టేందుకు దేవస్థానం జేసిపితో దర్జాగా పనులు చెయించడం వెనుక పలు అనుమానాలకు తావీసు ్తంది...? నాణ్యత కు తిలోదాకాలు ఇచ్చిన వాటిని చెరిపివేస్తు మరల పైపై మెరుగులు దిద్దేందుకో ఏమో ఇంజనీర్లు ఈ సాహసం చేస్తున్నారెమో..? అయిన ఈ గుత్తేదారుని పనులపై ఇంజనీర్లుకు అంతప్రేమేందుకో..? ప్రభాతవార్త కథనం ప్రచురించిన తదుపరి అసంపూర్తి పనులకు శ్రీకారం చుట్టడమే కాకుండా దేవస్థానం జేసిపిని వాడటంలో అంతర్యం ఏమిటన్నది ప్రశ్నర్థకంగా మారింది. దేవస్థానంకు చెందిన వాహనం వాడకలో అనుమానాలు తావిస్తున్నాయి. గుత్తేదారునికి బిల్లు చెల్లించాములే ఇక మమ్ముల్ని అడిగేదేవరు అని అనుకున్నారో ఏమో ఇంజనీర్లు...? అసలు గుత్తేదారుడు ఎవరు...? బినామి గుత్తేదారుడు ఏవరు...? అన్నది ఆ శ్రీశైల మల్లన్న నిగ్గుతేల్చాల్సి ఉంది.

**ఈఈ వివరణ:** నక్షత్రవనంలో జరుగుతున్న పనులకు వాడుతున్న జేసిపిపై దేవస్థానం ఈఈ వి.రామ్మ కృష్ణను ప్రభాతవార్త చరవాణీ ద్వారా వివరణ కొరగా చెట్లు నాటేందుకు హర్టికల్చర్‌వారు చుట్టు ట్రాక్టర్ తిరుగడానికి రోడ్డు వెయించుకుంటున్నారని జేసిపిని వాడుకుంటున్నారని తెలిపారు. అదే విధంగా నక్షత్రవనంలో ట్రాక్టర్‌తో మట్టి తోలుకోవాడానికి, మొక్కలు నాటేందుకు వాడుతున్నారని చెప్పారు.



## నేటి కలెక్టర్ల సదస్సు.. రాష్ట్ర అభివృద్ధికి నాంది కావాలి..!

- రాష్ట్రం కోసం అక్టోబర్ 2న విజన్ డ్యాక్యుమెంట్ విడుదల చేస్తాం
- రాష్ట్రంలో ఎంతో మంది సమర్థులైన అధికారులున్నారు
- కానీ గత ఐదు ఏళ్ళలో అంతా నిర్వీర్యం అయ్యారు
- ఐఏఎస్ అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లాలి...మానవీయ కోణంలో స్పందించాలి
- ఎమ్మెల్యేలు, మంత్రులు చెప్పేది అధికారులు వినాలి...వారి ఆలోచనలు అమలు చేయాలి
- జిల్లాస్థాయిలో కూడ విజన్ డాక్యుమెంట్ సిద్ధం చేసుకోవాలి... 100 రోజుల్లో మార్పు కనిపించాలి
- జిల్లా కలెక్టర్లు సమావేశంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు





**నంద్యాల, ఆగష్టు 5, ప్రభాతవార్త ప్రతినిధిః** సోమవారం నిర్వహిస్తున్న జిల్లా కలెక్టరు కాన్ఫరెన్స్ చారిత్రకమైనది. 1995 నుండి నేను విధిగా కాన్ఫరెన్స్ పెట్టి దిశా నిర్దేశం చేస్తున్నాను. ఈరోజు నిర్వహించే కాన్ఫరెన్స్ చరిత్ర తిరగరాయ బోతుంది. ఐదు సంవత ్సరాల క్రితం ప్రజావేదిక నిర్వహించిన కాన్ఫరెన్ ్స తో విధ్వంసానికి శ్రీకారం చుట్టింది గత ప్రభుత ్వం అధికారంలోకి వచ్చాక అన్నిరంగాలు విధ్వంసం చేశారు. మొత ్తం విధ్వంసం చేసిన రాష్ట్రాన్ని పునఃనిర్మించాలంటే భారీ కసరత్తు చేయాలని అహోర్నిశలు కష్టపడాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. మనం తీసుకునే నిర్ణయాలు భావి తరాలకు ఉపయోగపడాలన్నారు. 1995లో ఆర్థిక సంస్కరణలు రాకముందు భారత్‌లో 3 శాతం గ్రోత్ రేటు ఉంది. సంస్కరణల అనంతరం కాంపిటేటివ్ గ్రోత్ వచ్చింది. 2047కి ప్రపంచంలో భారతదేశం నెంబర్ 1 ఎకనామిగా ఉంటుంది. 2029లో 3వ లార్జెస్ట్ ఎకనామికి మనం రీచ్ అవుతాం. రాష్ట్రానికి హిస్టారికల్ అడ్వాంటేజెస్ చాల ఉన్నాయి. ప్రపంచంలో అత్యధిక పర్ కాపిటా ఇన్‌కమ్ ఇండియాది. మేం గత ఐదేళ్ళల్లో అన్నివిదాల ఇబ్బందులకు గురయ్యాం. ఎప్పుడు లేనివిధంగా ప్రజలు మాకుటమికి చారిత్రాత్మక మైన తీర్పు ఇచ్చారు. నాడు ఎన్నికల హామిలో ప్రజలు గెలవాలి ఎన్డియేకు ఓట్లు వేయాలని కోరాం. రాష్ట్రాన్ని పునఃనిర్మిస్తామని చెప్పాం. ప్రజలు గెలిచారు. మమ్ముల్ని గెలపించారు. రాష్ట్రాన్ని పునఃనిర్మాణంచేయాలంటే చాల సమస్యలు ఉన్నాయి. ఆర్థిక ఇబ్బందులు ఉన్నాయి. రాష్ట్ర పునఃనిర్మాణానికి ఈరోజు నిర్వహిస్తున్న కలెక్టర్ల కాన ్ఫరెన్స్ దిశా నిర్దేశం చేసిదిగా ఉండ బోతుంది. ఐదేళ్ళల్లో ఒక్క కలెక్టర్ల కాన్ఫరెన్స్ పెట్టలేదంటే పరిపాలన ఎలా జరుగుతుందో అర్థం చేసు కోవచు , రాబోయే కాలంలో మూడు నెలలకు ఒకసారి కలెక్టర్ల కాన ్ఫరెన్స్ పెట్టుకుందాం. ఇక గంటలతరబడి, రోజుల తరబడి కాన్ఫరెన్స్ ఉండ బోదు. అధికారులు, జవాబుదారి తనంతో పనిచేయాల్సి న అవసరం ఉంది. కొన్ని కీలకశాఖలు రాష్ట్ర అభివృద్ధికి దోహదం చేస్తాయి. అభివృద్ధితోనే ఆదాయం. ఆదాయం వస్తేనే ప్రజలకు..

• వివరాలు 2లో
















# అధికారులే కాదు.. అటెండర్లు కూడా రాలేదు..!

(మొదటి పేజీ తరువాయి ) :

తాజా కార్యక్రమానికి హెచ్ఓడిలు హాజరు కాలేదు... వారి తరువాతి అధికారులు హాజరు కాలేదు. చివరకు ఆయా శాఖల అటెండర్లు కూడా హాజరు కాలేదు. ఇదేనా కలెక్టర్ ఆగ్రహానికి సమాధానం అని పరిష్కార వేదిక కార్యక్రమంలో చతుర్లు వినిపించాయి. జిల్లా కలెక్టర్ రంజిత్ భాష రాష్ట్ర ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్ర స్థాయి కాన్ఫరెన్స్ నిమిత్తం అమరావతికి వెళ్లారు. అదే కార్యక్రమం సంబంధించి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొనే నిమిత్తం డిఆర్ఓతో పాటు కొందరు జిల్లా అధికారులు వీడియో కాన్ఫరెన్స్ హాల్లో కూర్చున్నారు. అయితే సోమవారం కావడంతో బాధితులు అర్జీలు పట్టుకొని కలెక్టరేట్‌కు వచ్చారు. సునయన ఆడిటోరియంలో నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంకు వచ్చారు. అయితే అక్కడ కలెక్టర్ లేకపోవడంతో వారు ఒకింత నిరుత్సాహపడ్డారు. ఎలాగో వచ్చాము కదా అని.. అక్కడ డిప్యూటీ కలెక్టర్లకు తమ ఫిర్యాదును అందించారు. కొన్ని ఫిర్యాదులకు సంబంధించి ప్రభుత్వం విభాగాలను పిలవడంతో అధికారులు లేదా వారి సిబ్బంది స్పందించి స్టేజి పైకి వెళ్లి అధికారుల సూచనల మేరకు బాధితులతో మాట్లాడి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అయితే మరికొన్ని ఫిర్యాదులకు సంబంధించి సంబంధిత విభాగాలను పిలువగా ఏలాంటి రెస్పాన్స్ రాలేదు. ఎవరు లేచి స్టేజి పైకి రాలేదు. దీంతో ఏం చేయాలో అక్కడ డిప్యూటీ కలెక్టర్లకు అర్థం కాలేదు. ఉదాహరణగా ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ నుంచి ఏ ఒక్కరూ హాజరు కాకపోవడంతో సంబంధిత ఫిర్యాదుకు సంబంధించి డిప్యూటీ కలెక్టర్లు ట్రైబల్ వెల్ఫేర్ అధికారులను పిలిచినప్పుడు స్పందన రాలేదు. అదేవిధంగా వక్ఫ్‌బోర్డుకు సంబంధించి ఫిర్యాదు రావడంతో అధికారులు బోర్డు సంబంధిత అధికారుల కోసం పిలిచారు. నో రెస్పాన్స్. అదే క్రమంలో ఎస్సీ కార్పొరేషన్‌తో పాటు మరికొన్ని విభాగాలకు సంబంధించి ఏ ఒక్కరు సదరు కార్యక్రమానికి హాజరు కాకపోవడం విచారకరం. సీఎం ఆధ్వర్యంలో జరిగే కాన్ఫరెన్స్ నేపథ్యంలో పలు విభాగాలకు సంబంధించిన అధికారులు తమ సిబ్బందిని ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి పంపించారు. కానీ కొన్ని విభాగాలకు సంబంధించిన వారు ఆ కార్యక్రమానికి ఎవరిని పంపించలేదు. గత సోమవారం హెచ్వోడీల గైర్హాజరుపై జిల్లా కలెక్టర్ రంజిత్ భాష ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ నేపథ్యంలో ఈ వారం కార్యక్రమంలో అధికారులు గానీ.. సిబ్బంది గానీ పూర్తిస్థాయిలో ఉంటారని ప్రజలు భావించారు. అయితే అందుకు భిన్నంగా కొన్ని ప్రభుత్వ విభాగాలకు సంబంధించి ఎవరు కూడా రాలేదు. కలెక్టర్ ఆగ్రహానికి స్పందన ఇదేనా...? అనే ప్రశ్న వినిపించింది.

## బెలుం గ్రామంలో 20లీటర్ల నాటుసారా పట్టివేత



**కొలిమిగుండ్ల, ఆగస్టు5, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల పరిధిలోని బెలుం గ్రామంలో సోమవారం బనగానపల్లె ఎక్సైజ్ సీఐ వై.జోగేంద్ర తన సిబ్బందితో కలిసి గ్రామంలో తనిఖీ చేయగా తోక దిబ్బరాజు కుమారుడు తోక నాగరాజు ఇంటి వద్ద 20 లీటర్ల నాటుసారాతో పట్టుబడ్డాడు. దొరికిన నాటుసారాను సీజ్‌చేసి ముద్దాయిని అరెస్ట్‌చేసి రిమాండ్‌కు పంపినట్లు సీఐ తెలిపారు. ఈ తనిఖీల్లో సీఐతోపాటు ఎస్ఐ పోతులయ్య, ఎక్సైజ్ సిబ్బంది వెంకటరమణ, ప్రసన్న, పాములేటి, శివన్న తదితరులు పాల్గొన్నారు.

## గెస్ట్ లెక్చరర్ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

**బనగానపల్లె, ఆగస్టు5, ప్రభాతవార్త:**

బనగానపల్లె పట్టణంలోని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గెస్ట్ లెక్చరర్ పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.వేణుగోపాల్ తెలిపారు. కళాశాల నందు పొలిటికల్ సైన్స్-1, హిందీ-1, కంప్యూటర్ సైన్స్-1, ఫిజికల్ డైరెక్టర్-1 సబ్జెక్టులకు సంబంధించి గెస్ట్ లెక్చరర్లను నియమిస్తున్నట్లు తెలిపారు. అర్హత కలిగిన అభ్యర్థులు ఈనెల 8వ తేది సాయంత్రం 5గంటల లోపు కళాశాల ఆఫీస్‌లో దరఖాస్తులను అందజేయాలని తెలిపారు. అర్హత కలిగిన అభ్యర్థులను 9వ తేది ఇంటర్వ్యూ చేసి నియామకం చేయడం జరుగుతుందని ప్రిన్సిపాల్ తెలిపారు.

## నేటి కలెక్టర్ల సదస్సు.. రాష్ట్ర అభివృద్ధికి నాంది కావాలి..!

(మొదటి పేజీ తరువాయి ) :

ఖర్చుచేయగలుగుతాం. అభివృద్ధితోనే ప్రజలకు సంతృప్తి ఉంటుంది. మెరుగైన పాలన అందించడం మా బాధ్యత. దానికి మేం కట్టుబడి ఉంటాం. ఐఏఎస్ కావడం ఒక కల, కలెక్టరుగా పనిచేయడం పెద్ద డ్రీమ్ పనిచేస్తే అధికారులను ప్రొత్సహిస్తాం. అధికారులు మానవతాదృక్పదంతో పనిచేయాలి. ఉత్తమ కలెక్టరుగా తమకు తాము మార్కు క్రియేట్‌చేసుకోవాలి. ఆ లక్ష్యంతోనే పనిచేయాలి. అదే సంకల్పం బూనాలి. ఆ దిశగా ముందుకు వెళ్లాలి. 2014 రాష్ట్ర విభజనతో ఇబ్బందులు వచ్చాయి. 2019లో వచ్చిన అడ్మినిస్ట్రేషన్‌లో చాల నష్టపోయం. ప్రభుత్వం అధికారంలోకి రాగానే 7 శ్వేతపత్రాలు విడుదల చేశాం. మంచి పాలనతో ప్రజలకు మెరుగైన పాలన జీవన ప్రమాణాలు అందించాలి. మాకు వచ్చిన 5 వేల పిటిషన్లలో సగం ల్యాండ్‌కు సంబంధించిన సమస్యలు ఉన్నాయి. దీన్ని బట్టి విధ్వంసం ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. నా 14 సంవత్సరాల కేరిర్‌లో ఇంత విధ్వంసం చూడలేద. తొలి క్యాబినెట్‌లో ల్యాండ్‌టైటిలింగ్‌యాక్టుకు రద్దుచేశాం. సర్వేను హోల్డ్‌లో పెట్టాం. సర్వేరాళ్ళపై ఫోటో పెట్టుకోవాలనుకోవడం దురా గ్రమైన ఆలోచన. పట్టాదారు పాస్‌పుస్తకాల్లో ఫోటో పెట్టుకోవడం అన్యాయం. వారసత్వ ఆస్తులపై ఫోటోలు ముద్రించుకోవడం దుర్మార్గం. కలెక్టర్లు అధికారులు, అధికారులు సరికొత్త వినూత్న అలోచనలతో ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉంది. సంపద సృష్టించాలి. మన ప్రభుత్వం సంక్షేమంపై దృష్టిసారిస్తుంది. గతంలో పబ్లిక్, ప్రైవేట్ పార్టనర్‌షిప్ (పి3)తో భిన్నంగా ముందుకు వెళ్లాం. విజయం సాధించాం. ఇప్పుడు పబ్లిక్ ప్రైవేట్ పీపుల్స్ పార్టనర్‌షిప్ (పి4) మోడల్‌తో ముందుకు వెళ్దాం. ప్రస్తుతం పెన్షన్లపై నెలకు రూ.2730 కోట్లు ఏడాదికి రూ.33 వేల కోట్లు, ఐదు సంవత్సరాలకు రూ.1,63,000 వేల కోట్లు ఖర్చుచేస్తున్నాం. గత ప్రభుత్వంలో బటన్ నొక్కడం తప్ప ప్రజలను పరామర్శించలేదు. మీటింగ్‌లకు బలవంతంగా మనుష్యలను తీసుకువచ్చి ఇబ్బందులు పెట్టారు. త్వరలోనే "పేదల సేవలో" అనే కార్యక్రమం కింద మనం అనుసంధానం అవుతాం. పేదవారిని చూచినప్పుడు మనసు చలించాలి. ఏమిచేస్తే పేదరికం పోతుందో అలోచించాలి. 0 పావర్టీ అనే మన ప్రభుత్వ లక్ష్యం. ఈజ్ అఫ్ పబ్లిక్ సర్వీసెస్ రావాలి. ప్రజల జీవన ప్రమాణాలు మెరుగయ్యేలా చేయాలి. మనవతా దృక్పదంతో అలోచిస్తే సమస్యలకు పరిష్కారంచేయగలం. అలాంటి అలోచనలకు అధికారులు శ్రీకారం చుట్టాలి. ప్రభుత్వంలో ఏవరు పెత్తందారి వ్యవస్థల ప్రవర్తించకూడదు. అసహ్యంగా మాట్లాడరాదు, అనవసరంగా దూషించవద్దు. ప్రతిశనివారం సిఎంఓ ఎలా పనిచేస్తుందో రివ్యూవ్ చేసుకుంటున్నాం. నియంత (డిక్టెటర్)లో అనుకున్నవారు ఏవరు మళ్లి గెలువలేదు. ఏవరుతప్పులు చేయకూడదు. ప్రజాప్రతినిధులు వాస్తవాన్ని మీ దృష్టికి తీసుకువచ్చినప్పుడు సంబంధిత సమస్యలు పరిష్కరించాలి. నాయకత్వం అంటే ఓనర్‌షిప్‌గా భావించాలి. ప్రతిఒక్క అధికారి ప్రభుత్వం చేసే కార్యక్రమాలు ఓన్ చేసుకోవాలి. సమర్థవంతంగా పనిచేయాలి. నేను తప్పుచేసినా కరెక్టు చేసుకుంటాను మీరు కూడ కరెక్టు చేసుకోవాలి. సింపుల్ గవర్నెన్స్, ఎఫెక్టివ్ గవర్నెన్స్ ఉండాలి. నేను పర్యటనలకు వచ్చినప్పుడు చెట్టు నరికేయడం, పరదాలు కట్టడం, స్కూల్ బంద్‌చేయడం, రెడ్‌కార్పెట్లు వేయడం లాంటివి చేయకూడదు, సరికాదు.ప్రజలకు సేవచేయడంలో ఎలాంటి అసౌకర్యం కలిగించవద్దు. వికసిత ఆంధ్రప్రదేశ్ మన లక్ష్యం కావాలి. అక్టోబరు 2న మన విజన్ డాక్యుమెంట్‌ను విడుదల చేస్తాం. కలెక్టర్లు డిస్ట్రిక్ విజన్ డాక్యుమెంట్ తయారు చేయాలి. సెప్టెంబరు 20 వందరోజులు అవుతంది. ఇప్పటికే ఐదు సంతకాలు చేశాం ఏడు శ్వేతపత్రాలు విడుదల చేశాం. విజన్ 2020ని అప్పట్లో ఎగతాళి చేశారు. చేసి చూపించాం. అలాగే కొత్త విజన్‌ను అలోచించాలి. సూపర్ సిక్స్ హామీలకు కట్టుబడి ఉన్నాం. ఆగష్టు 15న అన్నక్యాంటిన్‌లను పెట్టబోతున్నాం. ఎన్నికల మేనిఫెస్టో అందరి వద్ద ఉంటుంది. నాన్ ఫైనాన్షియల్ ఇష్యూస్‌ను ముందుగా పరిష్కరించాలి. అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి పర్యటించాలి. తద్వారా మంచి మార్పు వస్తుంది. త్వరలోనే మళ్లీ 1995 చంద్రబాబు నాయుడును చుస్తారు. హైదరాబాద్ ఐటి అభివృద్ధిని అధికారులే చేశారు. ప్రజలు మమ్మల్ని ఎన్నుకున్నారు. మీద్వారా పనులు చేయించాలి. అంగన్‌వాడికి వెళ్లా, డ్రెయిన్‌కు వెళ్లా అధికారులు ప్రజల కనీస అవసరాలను గుర్తించాలి. గ్యాస్, స్ట్రీట్ లైట్లు, రోడ్లు, సిమెంటు రోడ్లు, వేస్టు మేనేజ్‌మెంట్ తదితర సమస్యలు గుర్తించి పరిష్కరించాలి. టూరిజానికి అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలి. ఎంతపెట్టుబడులు పెట్టారన్నది కాదు ఎంతమందికి ఉపాధి కల్పించామన్నది ముఖ్యం. మంచిగా అలోచిస్తే పేదరిక నిర్మూలన సాధ్యమవుతుంది. రాష్ట్రంలో నదుల అనుసంధానం జరగాలి. ప్రతి ఏకరాకు నీరు అందించాలి. తద్వారా ఆర్థిక పరిపుష్టి జరుగుతుంది. ఇన్నోవేటివ్‌గా పనిచేయగలగాలి. వర్కుహార్డ్, వర్కుస్మార్ట్, థింక్ గ్లోబల్లి ఇది మన నినాదం కావాలి.

## ముద్దాయిలు అరెస్టు రిమాండ్ కు తరలింపు

**: అభినందనలు తెలిపిన జిల్లా ఎస్పి**



**ప్యాపిలి ఆగస్టు5, ప్రభాతవార్త:** ప్యాపిలి పట్టణము లో శనివారం జరిగిన గొడవ లో బలరాముడు, రంగమ్మ, పులి శేఖర్ లపై దాడి చేసి గాయపరిచిన శేఖర్, కమలాకర్, కళ్యాణ్, దివాకర్, సునీత, రాణి లను సోమవారం అరెస్టు చేసి రిమాండ్ నిమిత్తం డోన్ కోర్ట్ లో హాజరుపరచడమయినదని .ఈ కేసు లో ని ముద్దాయిలను త్వరగా అరెస్ట్ చేసిన ఇంచార్జ్ ఎస్ఐ చంద్ర మోహన్, వారి సిబ్బందిని గౌరవ జిల్లా ఎస్పి అభినందించారని . గ్రామములో మళ్లీ ఎటువంటి గొడవలు జరగకుండా పోలీస్ పికెట్ ఏర్పాటు చేయడమయినదని . సీఐ సుధాకర్ రెడ్డి తెలిపారు

## శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే తాటతీస్తా...

**డీఎస్పీ రామాంజి నాయక్**

**: సోమవారం ఆత్మకూరు డిఎస్పీగా బాధ్యతలు**



**ఆత్మకూరు ఆగస్టు 5 ప్రభాతవార్త :** శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే తాట తీయక తప్పదని ఆత్మకూరు డిఎస్పి రామాంజి నాయక్ పేర్కొన్నారు సోమవారం ఆత్మకూరు పోలీస్ సబ్ డివిజన్ అధికారిగా బాధ్యతలు చేపట్టారు ఈ సందర్భంగా మీడియాతో ప్రత్యేకించి మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా పోలీస్ శాఖలో జరిగిన సాధారణ బదిలీలలో భాగంగా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పదవీ బాధ్యతలు చేపట్టడం జరిగిందన్నారు గతంలో కర్నూలు నంద్యాల ఉమ్మడి జిల్లాలలో ఎస్సీ ఎస్టీ సెల్ డీఎస్పీగా విధులు నిర్వహించానని గుర్తు చేశారు ప్రస్తుతం ఏలూరులో ఎస్సీ ఎస్టీ సెల్ డీఎస్పీగా ఉండడంతో సాధారణ బదిలీలలో ఆత్మకూరు పోలీస్ సబ్ రావడం జరిగిందని అన్నారు ముఖ్యంగా ఆత్మకూరు పోలీస్ సబ్ డివిజన్ పరిధిలో జరిగే నాటు సారా అక్రమ మద్యం గంజాయి రేషన్ మాఫియా జూదం మట్కా తదితర అసాంఘిక శక్తులపై ప్రత్యేక పోలీసు నిఘా ఉంచడం జరుగుతుందని వివరించారు ప్రజా సమస్యలు ఏవైనా పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులను గౌరవంగా తమ సమస్యల్ని పరిష్కరిస్తామని తెలియజేశారు డీఎస్పీగా బాధ్యతలు చేపట్టడంతో పలువురు రాజకీయ నాయకులు సామాజిక వ్యాపారవేతలు ఎస్సైలు సీఐలు పోలీస్ సిబ్బంది ఆత్మకూరు డివిజన్ మీడియా మిత్రులు పలువురు డీఎస్పీ రామంజి నాయక్ కు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు .

## ఆత్మకూరు తహసిల్దార్‌గా బాధ్యతలు

**: ప్రత్యేక అభినందనలు తెలియజేసిన రెవెన్యూ శాఖ సిబ్బంది**



**ఆత్మకూరు ఆగస్టు 5 ప్రభాతవార్త :** రాష్ట్రంలో ఎన్నికలు ముగిసిన తర్వాత రాష్ట్ర వ్యాప్తంగా రెవెన్యూ శాఖలో తహసిల్దార్లను బదిలీలు చేసిన నేపథ్యంలో సాధారణ బదిలీలలో భాగంగా సోమవారం ఆత్మకూరు తహసీలా రుగా రత్న రాధిక బాధ్యతలను చేపట్టారు ముందుగా రెవెన్యూ శాఖ సిబ్బంది ఆమెకు పూల పుష్పాలతో ప్రత్యేక ఆహ్వానం పలికారు అనంతరం ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలోని రైతు సమస్యలపై అన్ని విధాలుగా పరిష్కరించే విధంగా ప్రత్యేక చొరవ తీసుకుంటామని తెలియజేశారు ముఖ్యంగా వీఆర్వోలు గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాల వరకు ప్రజా సమస్యలపై నిర్లక్ష్యం చేయరాదని సూచించారు ప్రజలు నేరుగా తహసిల్దార్ దృష్టికి తీసుకొని వస్తే ఆ సమస్యలను పరిష్కారం చేసే విధంగా రెవెన్యూ శాఖ పనిచేస్తుందని వివరించారు. వీరి వెంట డిప్యూటీ తహసిల్దార్ జి.మనోహర్,హరికృష్ణ, సీనియర్ అసిస్టెంట్ వెంకటరమణ జూనియర్ అసిస్టెంట్లు రంగస్వామి, ఖాజావలి, మండల సర్వేయర్ రాజశేఖర్, వీఆర్వోలు మా భాష, శంకర్ రెడ్డి,అబ్దుల్లా, శ్రీలక్ష్మి, శ్రీనివాసులు, నాగభూషణం, సోమశేఖర్ , తదితరులు పాల్గొన్నారు.

## నంద్యాల జిల్లాలో యువత వలసలు అపండి



**నంద్యాల, ఆగస్టు 5,ప్రభాతవార్తప్రతినిధి :** నంద్యాల లోక్ సభ పరిదిలోని యువతను వలసలు అపాలని నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాది కల్పించాలని నంద్యాల పార్లమెంటు సభ్యురాలు లోక్ సభ టిడిపి డిప్యుటి ఫ్లోర్‌లీడరు డాక్టరు బైరెడ్డి శబరి కోరారు.సోమవారము లోక్ సభలోకార్మిక ఉపాది శాఖ మంత్రి భూపేందర్ యాదవ్‌ను నంద్యాల యంపి బైరెడ్డి శబరి కోరారు.ఈ సందర్భముగా అమె మాట్లాడుతూ అంధ్రప్రదేశ్ నుంచి ముఖ్యంగా నంద్యాల పార్లమెంటు నేఉండ ఇనిరుద్యోగ యువత ప్రతా ఏటా దేశంలోని ఇతర ప్రాంతాలకు ఉద్యోగ ఉపాది కోసం వలసలు పోతున్నారని నిరుద్యోగ యువత వలసలు కేంద్రం వెంటనే అపేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం 2024-25 బర్జెట్‌లో ప్రదార మంత్రి ప్యాకేజిలో ప్రకటించిందని ఈ 5సంవత్సరాల వ్యవదిలో4.1కోట్ల మంది యువతకు ఉపాది నైపుణ్యం ఇతర అవకాశాలను సులభతరము చేయడానికి 5 పథకాలు కేంద్ర వ్యంతో రూ 2లక్షల కోట్లు తాజా వార్శిక పియల్ యఫ్‌యస్ నివేదికలలో అందుబాటులో ఉన్న డేటా ప్రకారము వ్యవసాచ రంగంలో సాదారన స్థితిలో ఉన్న కార్మికుల శాతము 2022-23లో 45.8శాతము ఉందని తాజా వార్శిక పియల్‌యఫ్‌యస్ నివేదికలలోఅందుబాటులో ఉన్న డేటా ప్రకారము 2017-18 నుండి 2022-23 వరకు 15.29సంవత్సరాల వయస్సుగల యువతకు సాదారణ స్థితిపై అంచనా వేయబడిన లేబర్ పోస్ పార్టిసిపేషన్‌రేట (యల్‌యఫ్‌పిఅర్) ఈ రెండింటిలోనూ పెరుగుతున్న ట్రెండను కలిగి ఉందని దిగువ పట్టిక ప్రకారము నంద్యాల లోక్ సభ నియోజక వర్గంలో సహ అంధ్రప్రదేశ్ రాష్ట్రంలోఎక్కువ మంది యువకులు గ్రామిక శక్తిలో చేరుతున్నారని కేంద్ర మంక్రతి భూపేందరు యాదవ్‌కు వివరించారు. యువతకు ఉద్యోగ ఉపాది కల్పించేందుకు కృషి చేస్తున్నామని నంద్యాల జిల్లాలో యువత వలసలు అపేందుకు చర్యలు తీసుకుంటామని యంపి బైరెడ్డి శబరికి కేంద్ర కార్మిక,ఉపాది శాఖ మంత్రి హామీ ఇచ్చారు.

## వెల్దుర్తి నూతన సిఐగా పదవీబాధ్యతలు చేపట్టిన బి.మధుసూధన్‌రావు

**- ప్రజల శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఎవరిని వదిలిపెట్టేదిలేదు..**



**వెల్దుర్తి,ఆగస్టు5,ప్రభాతవార్త :** వెల్దుర్తి సర్కిల్ నూతన సిఐగా బి.మధుసూధన్‌రావు సోమవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. ఇదివరకు వెల్దుర్తి సిఐగా విధులు నిర్వహిస్తున్న బి.వి.మధుసూధన్‌రావు సిసిఎస్‌కు వెళ్లినట్లు తెలిసింది.ఎన్నికల అనంతరం బదిలీల్లో భాగంగా ఎమ్మిగనూర్ పట్టణం సర్కిల్ సిఐగా విధులు నిర్వహిస్తున్న బి.మధుసూధన్‌రావు బదిలీపై వెల్దుర్తి సర్కిల్‌కు వచ్చారు.నూతన సిఐను వెల్దుర్తి,క్రిష్ణగిరి ఎస్సైలు సునీల్‌కుమార్,ఖాజావలి,ఏఎస్సై శివరామిరెడ్డి, పోలీస్‌సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిసి పరిచయం చేసుకున్నారు.ఎస్సై సునీల్‌కుమార్ సిఐకు పూలబోకె అందించి సాదరంగా ఆహ్వానించారు.సిఐకు ఎస్సై శాలువ,పూలమాలతో సన్మానించారు.ఈ సందర్బంగా పదవీబాధ్యతలు చేపట్టిన కొత్త సిఐ మాట్లాడుతూ ప్రజల శాంతి భద్రతలకు విఘాతం కలిగించిన వారెవరైనా వదిలిపెట్టేది లేదన్నారు.అసాంఘిక కార్యకలాపాల నిర్మూలనకు ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు.

## శ్రీ ఉమామహేశ్వర్లకు వైభవంగా పల్లకి మహోత్సవం



**బనగానపల్లెరూరల్, ఆగస్టు5, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని ప్రముఖ శైవక్షేత్రమైన యాగంటి శ్రీ ఉమామహేశ్వరస్వామి ఆలయం నందు సోమవారం సందర్భంగా శ్రీ స్వామిఅమ్మవార్లకు వైభవంగా పల్లకి మహోత్సవాన్ని నిర్వహించారు. ఈ మేరకు ప్రదోషకాల ప్రత్యేక పూజల అనంతరం శ్రీ స్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను అందంగా అలంకరించి పల్లకి నందు కూర్చుండజేసి నందిమండపంలో వేంచేపుచేసి ప్రత్యేక పూజల అనంతరం ఆలయ ప్రాంగణంలో శాస్రోక్తంగా మరియు వైభవోపేతంగా పల్లకి ఉత్సవాన్ని నిర్వహించారు. అనంతరం అక్కడికి వచ్చిన భక్తులకు శ్రీస్వామి వారి తీర్థప్రసాదాలను ఆలయ అర్చకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి బి.చంద్రశేఖర్‌రెడ్డి, పాతపాడు సర్పంచ్ బెడదల మహేశ్వరరెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు మహేష్ శర్మ, సత్యనారాయణ శర్మ, లోకనాథ్‌శర్మ, దేవుడు, రాఘవేంద్ర శర్మ, ఆలయ సిబ్బంది రమేష్ బాబు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## అర్హత లేని టీచర్లచే బోధన చేయిస్తున్న గ్లోబల్‌స్కూల్ పై చర్యలు తీసుకోవాలి

**గోనెగండ్ల ఆగస్టు 5 ప్రభాతవార్త :** అర్హత లేని ఉపాధ్యాయులతో విద్యార్థలకు విద్యాబోధన చేయిస్తున్న జీనియస్ గ్లోబల్ స్కూల్,వికాస్ స్కూల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని రాయలసీమ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు నాగరాజు డిమాండ్ చేశారు.సోమవారం గోనెగండ్ల ఎంఈవో కార్యాలయం నందు నిరసన తెలిపారు.అనంతరం ఎంఈవో 2 నీలకంఠకు వినతి పత్రం అందజేశారు.కనీస అర్హత లేని వారిచే బోధన చేయించడం ద్వార పిల్లలకు పూర్తిగా విద్యరావడం లేదని వారు ఆవేధన వ్యక్తం చేశారు.పిల్లల తల్లిదండ్రుల నుంచి వేలకు వేలు ఫీజులు వసూళ్లు చేస్తున్నారని వారు ఆరోపించారు.రేక్ షెడ్‌లకు రంగులు వేసి పిల్లల తల్లిదండ్రులను మోసం చేస్తున్నారని వారు అన్నారు.ఇప్పటికైన అధికారులు తగు చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో ఆందోళన ఉదృతం చేస్తామని వారన్నారు.ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు పూర్ణ,ఆశోక్,రాజారావు,పాల్గొన్నారు.

## ఖాజాకు మెరుగైన వైద్యసేవలు అందేలా చూస్తాం

**- మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి**



**బనగానపల్లెరూరల్, ఆగస్టు5, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణానికి చెందిన టీడీపీ కార్యకర్త ఖాజాకు మెరుగైన వైద్యసేవలు అందేలా చూస్తామని బనగానపల్లె గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి అన్నారు. ఈ మేరకు ఖాజా అనారోగ్యంతో బాధపడుతూ బనగానపల్లె పట్టణంలోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి అక్కడికి వెళ్లి ఖాజా ఆరోగ్య పరిస్థితి పై ఆరా తీశారు. షుగర్ లెవల్స్ అధికంగా ఉన్నాయని సీరియస్‌గా ఉందని వైద్యులు చెప్పడంతో అప్పటికప్పుడు బీసీ రాజారెడ్డి అంబులెన్స్‌ను ఏర్పాటు చేయించి మెరుగైన వైద్యం కోసం నంద్యాలకు తరలించారు. అలాగే స్థానిక ప్రైవేట్ ఆసుపత్రి బిల్లు డబ్బులు మొత్తం చెల్లించి బీసీ రాజారెడ్డి తన ఉదారస్వభావాన్ని చాటుకున్నారు. అలాగే నంద్యాలలోని వైద్యులతో మాట్లాడి ఖాజాకు మెరుగైన వైద్యసేవలు అందేలా చూస్తామని బీసీ రాజారెడ్డి వారి కుటుంబ సభ్యులకు భరోసానిచ్చారు.

## కోర్టు ఆదేశాలను ఖాతరు చేయని అధికారులపై చర్యలు తీసుకోవాలని వినతి

**- చర్యలు తీసుకోక పోతే మంత్రి నారా లోకేష్‌కు ఫిర్యాదు**

కోడుమూరు,ఆగష్టు 5, ప్రభాతవార్త ః కోడుమూరు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలల్లో మధ్యాహ్న భోజన నిర్వాహుకురాలుగా పనిచేస్తున్న బోయ ఆదిలక్ష్మీ అనే పొదుపు మహిళను గత ప్రభుత్వంలో అర్థాంతరంగా తొలిగించిన విషయం వెలిసిందే. ఈ అక్రమ తొలగింపుపై బాధిత మహిళ ఆంధ్రప్రదేశ్ ఉన్నత న్యాయస్థానంను ఆశ్రయించింది. ఈ మేరకు కోర్టు ఆ పిటిషన్‌పై విచారించిన న్యాయస్థానం 17.11.2023న తిరిగి ఆదిలక్ష్మికే మధ్యాహ్న భోజన నిర్వాహుకురాలుగా విధుల్లోకి తీసుకోవాలని తీర్పునిచ్చింది. ఈ తీర్పు ఉత్తర్వులను జిల్లా విద్యాశాఖ అధికారికి అందడంతో వెంటనే ఆదిలక్ష్మికి భోజన నిర్వాహుకురాలుగా తీసుకోవాలని జిల్లా ఉన్నతాధికారులు స్థానిక అధికారులకు ఆదేశాలు వచ్చాయి. అయితే ఇక్కడ ఉన్న మండల స్థాయి అధికారులు మాత్రం ఇంత వరకు రాష్ట్ర హైకోర్టు ఉత్తర్వులు, జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాలను ఏ మాత్రం పట్టించుకోవడం లేదని బాధితరాలు ఆదిలక్ష్మి ఆరోపణ చేసింది. తక్షణమే తనను విధుల్లోకి తీసుకోకుంటే తాను ఈ విషయంపై రాష్ట్ర విద్యాశాఖా మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకోవడంతో పాటు జిల్లా కలెక్టర్‌కు,కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరికి ఫిర్యాదు చేస్తానని స్పష్టం చేసింది. అంతే గాక కోర్టు ఉత్తర్వులను ఖాతరు చేయని అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేస్తోంది. కాగా కోర్టు ఉత్తర్వులను కూడా స్థానిక అధికారులు పట్టించుకోక పోవడం గమనార్హం.

## అరోగ్యవంతులుగా ఉంటే విద్యలో మేటిగా నిలుస్తారు



**కోవెలకుంట్ల, ఆగస్టు 5,ప్రభాతవార్త :** విద్యార్థులు విద్యలో మేటిగా నిలువాలంటే సంపూర్ణ అరోగ్యవంతులుగా ఉండాలని డాక్టరు చంద్రశేఖరరెడ్డి,డాక్టరు సృజనలు చెప్పారు. ఎపి హైకోర్టు అదేశాల మేరకు కోవెలకుంట్ల జూనియర్ సివిల్ జర్జి ఫేక్ అబ్దుల్‌రహెమాన్ అద్వర్యంలో స్థానిక హరిబాలట్రస్టులో వైద్య విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈసందర్భము అక్కడున్న బాల బాలికలకు డాక్టరు చంద్రశేఖరెడ్డి వైద్య పరీక్షలు చేశారుఅనంతరము వారికి కావల్సిన మందులను ఉచితంగా అందించారు. ఈసందర్భముగా ఏర్పాటు చేసిన సమావేశములో డాక్టరు చంద్రశేఖరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు సంపూర్ణ అరోగ్య వంతులుగా ఉంటే విద్యాలో మేటిగా నిలుస్తారని చెప్పారు.అలాగే విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో పాల్గొంటే శారీర పుష్టితో పాటు మెదడు చాలా చురుగ్గా పని చేస్తుందని అలాగే శారీరకమైన వ్యాదులు రావని చెప్పారు. ఈకార్యక్రమంలో బార్ అసోషియేషన్ అద్యక్షులు శ్రీనివాసులు, సీనియర్ లాయర్లు జియల్ నరసింహులు, తిరుపతయ్య, ఖాపింసాహెబ్, శేఖరు, రాజశేఖరు, నాగేషు, రమేష్ ఇంద్రకుమారు ట్రస్టు సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులు కష్టపడి చదివితేనే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చు

**- ప్రతి విద్యార్థి తమ భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకుని ముందుకు సాగాలి - బీసీ ఇందిరారెడ్డి**



**బనగానపల్లెరూరల్, ఆగస్టు5, ప్రభాతవార్త:** విద్యార్థులు కష్టపడి చదివితేనే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చునని రాష్ట్ర రోడ్లు, భవనాల, మౌలిక సదుపాయాలు మరియు పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి సతీమణి, రాష్ట్ర థాయ్‌బాక్సింగ్ చైర్‌పర్సన్ బీసీ ఇందిరారెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రాజిక సత్యప్రపూర్ణ ఆహ్వానం మేరకు కళాశాలలో విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు మరియు నోటు పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో బీసీ ఇందిరారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా బీసీ ఇందిరారెడ్డి అక్కడికి చేరుకోగానే కళాశాల ఉపాధ్యాయ బృందంతోపాటు విద్యార్థులకు ఆమెకు ఘనంగా స్వాగతం పలికారు. తనంతరం బీసీ ఇందిరారెడ్డి స్వయంగా విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా బీసీ ఇందిరారెడ్డి మాట్లాడుతూ నేటి ఆధునిక యుగంలో విద్యార్థులు పలు రకాల చెడు అలవాట్లకు లోనవుతున్నారని అలాంటి వాటికి దూరంగా ఉండాలన్నారు. అదే విధంగా విద్యార్థులు విద్యను పక్కనపెట్టి సెల్‌ఫోన్లకు పరిమితమవుతున్నారని తద్వారా విద్యలో రాణించలేకపోతున్నారని ఆమె తెలిపారు. కావునా ప్రతిఒక్క విద్యార్థి సెల్‌ఫోన్లకు దూరంగా ఉండాలని ఆమె సూచించారు. ప్రతి విద్యార్థి కష్టపడి కాకుండా ఇష్టపడి చదివితేనే తమ భవిష్యత్తులో ఉన్నత స్థానానికి చేరుకోవచ్చునని ఆమె ఆకాంక్షించారు. తద్వారా తాము చదివే పాఠశాలకు, తమ తల్లిదండ్రులకు మంచి పేరును తీసుకురావాలని ఆమె ఆకాంక్షించారు. అదే విధంగా విద్యార్థి దశ చాలా అమూల్యమైందని ఈ దశలో ఏకాగ్రతతో చదివితే ఉన్నత లక్ష్యాలను అధిగమించవచ్చునన్నారు. ప్రతి విద్యార్థి తమ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ముందుకు సాగాలన్నారు. అలాగే మహిళల పట్ల గౌరవ మర్యాదలతో మెలగాలని దిశానిర్దేశం చేశారు. అనంతరం విద్యార్థిని, విద్యార్థులకు కళాశాలలో అందుతున్న సౌకర్యాలు, అవసరాల పై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ హెచ్ఎం ఐ.ఎస్.పక్కీరరెడ్డి, రాయలసీమ సలాం, గుళ్లదుర్తి హరి, కళాశాల అధ్యాపకులు కృష్ణుడు, అధ్యాపక బృందం, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## అసాంఘిక కార్యకలాపాల పై ప్రత్యేక నిఘా పెడతాం

**- సీఐ డి.వెంకటేశ్వరరావు**



**బేతంచెర్ల, ఆగస్టు5, ప్రభాతవార్త:** మండలంలో అసాంఘిక కార్యకలాపాల పై ప్రత్యేక దృష్టి పెట్టి వాటిని నిర్మూలనకు కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ డి.వెంకటేశ్వరరావు అన్నారు. సోమవారం ఎస్‌బీ నుండి బదిలీ అయిన వెంకటేశ్వరరావు బేతంచెర్ల సీఐగా బాధ్యతలు చేపట్టారు. ముందుగా ప్రముఖ వైష్ణవ పుణ్యక్షేత్రం శ్రీ మద్దిలేటి లక్ష్మినరసింహస్వామి ఆలయం నందు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్టేషన్‌కు చేరుకుని బాధ్యతలు చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ తాను ప్రస్తుతం ఎస్‌బీ సీఐగా విధులు నిర్వహించడంతో మట్కా, సారా, గంజాయి, అక్రమ మద్యం వంటి అసాంఘిక కార్యకలాపాలు సమాచారం ఉందన్నారు. అందరి సహకారంతో వాటిని నిర్మూలనకు కృషి చేస్తానని ఆయన అన్నారు. సీఐకి పలువురు రాజకీయ నాయకులు, ఎస్ఐ శివశంకర్ నాయక్, సిబ్బంది స్వాగతం పలికారు.

## సాయిబాబా ఆలయ ప్రాంగణంలోని హుండి మాయం



**కొత్తపల్లి, ఆగష్టు 5, ప్రభాతవార్తః** కొత్తపల్లి మండలంలోని ఎదురుపాడు గ్రామంలో వెలసిన సాయిబాబా ఆలయ ప్రాంగణంలోని హుండిని ఆదివారం అర్ధరాత్రి గుర్తుతెలియని దుండగులు మాయం చేశారు. నాలుగు నెలల క్రితం సాయిబాబా ఆలయ ప్రతిష్ట చేసి హుండిని ఏర్పాటు చేశారు. అప్పటి నుండి హుండిని లెక్కించలేదని సొమ్ముంతా అపహరించారని భక్తులు వాపోతున్నారు. గత నెలరోజుల క్రితం ఎదురుపాడు మసీద్ విద్యుత్ మోటర్, కొక్కెరంచ గ్రామంలో కానుకల పెట్టెను దొంగలు అపహరించారు. గత మూడు నెలలుగా ఈగ్రామాల్లో దొంగతనాలు పెరుగుతున్నాయని పోలీసులు ప్రత్యేక చొరవతీసుకొని దొంగతనాలను నియంత్రించాలని ఆ గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## కళార్చనలో సామాజిక అంశాలపై చిత్రలేఖనం పోటీలు

**నంద్యాల విద్య, ఆగష్టు 5, ప్రభాతవార్తః** కళారాధన నంద్యాల ఆధ్వర్యంలో నంద్యాల ఐఎంఏ లయన్స్ క్లబ్‌ల సంయుక్త సహకారంతో దేశ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని సోమవారం ఉదయం సామాజిక అంశాలపై చిత్రలేఖనం పోటీలు టౌన్ హాల్ ప్రాంగణంలో నిర్వహించారు. 300 మంది వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు సబ్ జూనియర్, జూనియర్, సీనియర్ విభాగాలలో పాల్గొన్నారు. విద్యార్థులు వివిధ సామాజిక సమస్యలపై, దురాచారాలపై తమ కుంచలతో చక్కటి చిత్రాలు వేశారు. లయన్స్‌క్లబ్ అధ్యక్షులు నిజాముద్దీన్, కళారాధన యువజన విభాగం అధ్యక్షుడు రంగనాథ్, నిర్వాహకులు మున్నా, హర్ష పోటీలు పర్యవేక్షించారు. మంగళవారం నిర్వహించే పోటీలు తెలుగు, హిందీ ఆంగ్ల బాషల్లో సబ్ జూనియర్, జూనియర్, సీనియర్ విభాగాలలో చక్కటి చేతిరాత పోటీలు టౌన్ హాల్ ప్రాంగణంలో నిర్వహిస్తారు.

## రామళ్లకోట సెక్టార్‌లో తల్లిపాల వారోత్సవాలు



**వెల్దుర్తి,ఆగస్టు5,ప్రభాతవార్త :** మండల పరిధిలోని రామళ్లకోట, ఎస్. బోయినపల్లి, క్రిష్ణాపురం గ్రామాల్లో ఐసిడిఎస్ వెల్దుర్తి ప్రాజెక్టు ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కేంద్రాల్లో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిడిపిఓ లూక్,మెడికల్‌ఆఫీసర్ భువనతేజ,సూపర్‌వైజర్ సరస్వతమ్మలు హాజరై తల్లిపాల వారోత్సవాల గురించి అవగాహన కల్పించారు.గర్భిణీస్రీలు,బాలింతలు మంచి పౌష్టి కాహారం తీసుకోవాలన్నారు.బిడ్డకు తల్లిపాలే ఇవ్వాలన్నారు.వ్యక్తిగతశుభ్రత ఖచ్చితంగా పాటించాల న్నారు. పుట్టిన శిశువుకు పుట్టినప్పటి నుంచి 6 నెలల వరకు తల్లిపాలే ఇవ్వాలని దీంతో పిల్లలకు వ్యాధినిరోధకశక్తి పెరుగుతుందన్నారు. అదేవిధంగా మండలంలోని ఎస్.బోయినపల్లిలో, క్రిష్ణాపురంలో సైతం తల్లిపాల వారోత్సవాల కార్య క్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సిడిపిఓ లూక్, మెడికల్ ఆఫీసర్ భువనతేజ,సూపర్‌వైజర్ సరస్వతమ్మ,ఏఎన్ఎం మద్దమ్మ,అంగన్‌వాడీవర్కర్స్ జె.లలితమ్మ, లక్ష్మీరత్నమ్మ,వెంకటేశ్వరమ్మ, ఇంది రమ్మ,సుగుణ,ఎంఎల్‌హెచ్ ఈశ్వరి,ఆశాకార్యకర్తలు కాంతమ్మ, రేణుక,హెల్పర్లు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడి టీచర్‌పై సిడిపిఓ విచారణ



**మంత్రాలయం,ఆగస్టు 5,ప్రభాతవార్త:** నియోజకవర్గకేంద్రమైన మంత్రాలయంలోని నాలుగవ అంగన్‌వాడి టీచర్ శ్వేతపై సోమవారం ఐసిడిఎస్ అధికారులు విచారణ చేపట్టారు.గత శనివారం మంత్రాలయంకు చెందిన బాలిక మనీషను టీచర్ పాఠాలను చెప్పనందుకు దారుణంగా కొట్టిన సంగతి పాఠకులకు తెలిసిందే.ఇందులో భాగంగా ఐసిడిఎస్ సిడిపిఓ నాగమణి అంగన్‌వాడి సెంటర్‌లో విచారణ చేశారు.బాలికతో పాటు వారితల్లిని పిలిపించి అందరి సమక్షంలో విచారణ చేయడం జరిగి ంది.ఈ విచారణలో అంగన్‌వాడి టీచర్ బాలికను కొట్టినట్లు తేలిందన్నారు.పూర్తిస్థా యిలో విచారణ జరిపి బాలిక తల్లిదండ్రులకు న్యాయం చేస్తామని సిడిపిఓ తెలిపారు.అంగన్‌వాడి టీచర్‌పై శాఖాపరమైన చర్యలు చేపట్టాలని జిల్లా ఉన్నతాధికారులకు సమగ్ర నివేదిక అందజేస్తామన్నారు.మండలంలోని అంగన్‌వాడి సెంటర్‌లలో ఎవరుకూడా పిల్లలను కొట్టడానికి వీలులేదని సిడిపిఓ తెలిపారు.అంగన్‌వాడి టీచర్,ఆయాకు మెమో జారీ చేశామన్నారు.వీరివె ంట సూపర్‌వైజర్ నాగలక్ష్మి తదితరులు ఉన్నారు.

## వర్షాభావ పరిస్థితులకు అనుగుణంగా పంటలకు ఎరువులు వేసుకోవాలి



**పెద్దకడుబూరు,ఆగస్టు 5,ప్రభాతవార్త :** ప్రస్తుతం వర్షాలు సరిగా లేనందున రైతులు తమ పంటలకు వర్షాభావ పరిస్థితులకు అనుగుణంగా ఎరువులు,మందులు వాడుకోవాలని బనవాసి కృషి విజ్ఞాన కేంద్రం కోఆర్డినేటర్ డాక్టర్ రాఘవేంద్ర,ఉద్యానవన,విస్తరణ వ్యవసాయ శాస్త్రవేత్తలు మౌనిక ,చందనలు రైతులకు సూచించారు. సోమవారం మండల వ్యవసాయాధికారి వరప్రసాద్ ఆద్వర్యంలో శాస్త్రవేత్తల బృందం మండల కేంద్రమైన పెద్దకడుబూరులో పత్తి,మిరప,వరి పంటలను క్షేత్ర సందర్శన చేశారు. వర్షాపాతం తక్కువగా ఉన్నందున పంటలను బట్టి భూములను బట్టి రైతులు,వ్యవసాయ అధికారులు సూచించిన ఎరువులు,మందులను వాడుకొని పంటలను రక్షించుకోవాలన్నారు. అనవసరంగా మార్కెట్‌లో ఏదిదొరికితే అవి మందులను కొనుగోలు చేసి పంటలకు వాడితే రైతులు నష్టపోయే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు శ్వేత,ఇందు,అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## పంటనమోదు ప్రక్రియను పరిశీలించిన వ్యవసాయాధికారి



**హొళగుంద,ఆగస్టు 5,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన హొళగుందలో సోమవారం వ్యవసాయాధికారి ఆనంద్ లోకదల్ పంట నమోదు ప్రక్రియ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024 ఖరీఫ్‌కు సంబంధించిన పంట నమోదు యాప్ రైతులకు అందుబాటులో ఉందన్నారు. ప్రతి రైతు తప్పనిసరిగా తాము వేసిన పంట వివరాలను మీ యొక్క గ్రామాల్లో ఉండే రైతు సేవా కేంద్రం సిబ్బందిని సంప్రదించి నమోదు చేసుకోవాలన్నారు. ఈ పథకం ద్వారా రాయితీ పథకాలు,పంట భీమా,పంట నష్ట పరిహారం,పంట కొనుగోలు అందుతాయన్నారు. పంటనమోదు చేసుకునే రైతులు ఆధార్,1బి,బ్యాంక్ పుస్తకం,ఫోటో,దరఖాస్తు ఫారం తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ విరుపాక్షి,విఏఏలు మణిశ్రీ,భారతి భాయ్,ఎంపిఈఓ నరసింహలు పాల్గొన్నారు.

## పన్ను వసూళ్లపై సమీక్ష సమావేశం



**ఆదోని,,ఆగస్టు 5,ప్రభాతవార్త :** మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమీషనర్ రామచంద్రరెడ్డి సోమవారం పన్ను వసూళ్లపై అడ్మిన్ సెక్రటరీలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కమీషనర్ మాట్లాడుతూ పట్టణంలో పన్ను వసూళ్లు 100శాతం చేయాలని అలాగే ప్రతి ఇంటికి పన్ను వేయాలని,ఇంటి నిర్మాణం తగ్గట్లుగా పన్ను ఉండాలని ఈ మూడు పనుల్లో ఏ ఒక్క పనిలోనైనా నిర్లక్ష్యం వహిస్తే కచ్చితంగా వారిపై తగిన చర్యలు తీసుకోబడునని అడ్మిన్ సెక్రటరీలను హెచ్చరించారు. ఈ సమావేశం నందు అసిస్టెంట్ కమీషనర్,రెవెన్యూ ఆఫీసర్,రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.

## తల్లీ,బిడ్డ సురక్షితంగా ఉండాలంటే బిడ్డకు తల్లిపాలు తాగించాలి :- ఆర్డీఓ రామలక్ష్మి



**పత్తికొండ,ఆగస్టు 5,ప్రభాతవార్త :** తల్లీ,బిడ్డ ఇద్దరు సురక్షితంగా ఉండాలంటే బిడ్డకు పుట్టిన వెంటనే తల్లిపాలను తాగించాలని ఆర్డీఓ రామలక్ష్మి అన్నారు. సోమవారం స్థానిక రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో తల్లిపాల వారోత్సవాలను ఆర్డీఓ రామలక్ష్మి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణిస్త్రీ,బాలింతలు,చిన్నారులు ఆరోగ్యంగా ఉండాలని ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అంగన్‌వాడీ కేంద్రాల్లో పౌష్టికాహారం అందిస్తుందన్నారు. గర్భవతులు, బాలింతలు తమ పిల్లలను సురక్షితంగా ఉంచుకోవాలన్నారు. అనంతరం ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారి కె నరసింహ,సూపర్‌వైజర్లు సుమిత్రమ్మ,అంగన్‌వాడి టీచర్లు,ఆయాలు ఆర్డీఓ కార్యాలయం నుండి అంబేద్కర్ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు.

## శశిధర్ అరెస్టుపై విధులు బహిష్కరించిన న్యాయవాదులు



**నందికొట్కూరు,ఆగస్టు 5,ప్రభాతవార్త:** నందికొట్కూరు బార్ అసోసియేషన్ సభ్యుడు జి.శశిధర్‌ను తెలంగాణ రాష్ట్రం అలంపూర్ పోలీసులు అక్రమ కేసులు బనాయించి అరెస్టు చేసి రిమాండ్‌కు పంపినందుకు నిరసనగా నల్లబ్యాడ్జీలు విధులను భహిస్కరించి నిరసన తెలిపారు. సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు వెంకటరాముడు మాట్లాడుతు శశిధర్ అలంపూర్‌లో 9 సంవత్సరాల క్రితం భూమిని కొనుగోలు దానిని స్వాధీనం చేసుకునేందుకు వెళ్ళిన అతనిని పోలీసులు అడ్డుకొని అరెస్టు చేశారని ఇందుకు భాధ్యులైన ఎస్.ఐ.పై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు పాల్గొన్నారు.

## ఎస్‌సి గ్రామ స్మశాన వాటిక దురాక్రమణకు గురికాకుండ చర్యలు తీసుకోవాలి

:- మిలటరీ కాలనీ తెదేపా నాయకులు పి అభిలాష్



**కర్నూలు రూరల్,ఆగస్టు 5,ప్రభాతవార్త :** మండలంలోని మిలటరీ కాలనీ ఎస్‌సి గ్రామ స్మశాన వాటిక దురాక్రమణకు గురికాకుండ చర్యలు తీసుకోవాలని మిలటరీ కాలనీ తెలుగుదేశం పార్టీ నాయకులు పి అభిలాష్ అధికారులను కోరారు. సోమవారం స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజా పరిష్కార వేదిక నందు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ చిరంజీవికి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బత్తుల బిల్డర్స్ కన్‌స్ట్రక్షన్స్ ప్రైవేటు సంస్థ వారు సర్వేనంబర్ 700,214/2లలో వారి వెంచర్ నిర్మాణం కొరకు గార్గేయపురం చెరువుకు సంబంధించిన వాగు(మూడు బావుల కాలువ) ఆనుకుని వారి వెంచర్ ప్రహారీ గోడను నిర్మించుకోవడం జరిగిందన్నారు. వారి వెంచర్ పక్కన ఎల్లప్పుడు నీటి ప్రవాహంతో ప్రవహిస్తున్న వాగును దాని విస్తీర్ణం చెరిపివేసి వాగును దగ్గరికి కుదించి వేయడం వలన అందులో పెద్దపెద్ద బండరాళ్లను వాగు వెంబడి వేసి వాగును చదును చేయడం వల్ల వెంచర్‌కు ఎదురుగా ఉన్న ఎస్‌సి వారికి సంబంధించిన స్మశానంలోకి చెరువుకు సంబంధించిన వరదనీరు వచ్చి సమాధులను కూడా వరదలో కొట్టుకుపోయేలాగా ప్రభుత్వ వాగును విచ్ఛిన్నం చేస్తున్నారని తెలిపారు. ఈ వాగు ఎంత విస్తీర్ణంలో ఉందనేది రెవెన్యూ,చిన్ననీటి పారుదల శాఖ అధికారులు పరిశీలించి ఆక్రమించిన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. ఒకవేళ ఈ వాగు ఆక్రమణకు గురైందంటే భవిష్యత్తులో కింద నివాస స్థలాలలోకి వరదనీరు చేరి ప్రజలకు ఇబ్బందులు తలెత్తే అవకాశాలు ఉన్నాయన్నారు. అలాగే రియల్ ఎస్టేట్ వెంచర్‌దారులు గార్గేయపురం చెరువు గట్టు మీద కొద్ది భాగం వరకు కర్నూలు–గుంటూరు ప్రధాన జాతీయ రహదారి పక్కన వారి వెంచర్‌కు సంబంధించిన భారీ ఓర్డింగ్‌లను పెట్టడం జరిగిందని ఈ ఓర్డింగులు పెట్టడం వలన ప్రమాదాలు జరిగే అవకాశాలున్నాయన్నారు. నగరవనంకు వెళ్లేదారిలో ప్రభుత్వం నగరవనం సందర్శకుల కోసం వేసిన రోడ్డు కూడా కొంతమేర ధ్వంసం అయ్యిందని దీనిని కూడా అధికారులు పరిశీలించాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాయప్ప,ఏసురత్నం,థామస్,రాజయ్య,సురేష్,మధు తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి ఫిల్టర్ బెడ్ మరమత్తులు



**పత్తికొండ,ఆగస్టు 5,ప్రభాతవార్త :** మండల పరిధిలోని కొత్తపల్లి స్కీం పంప్‌హౌస్ వద్ద ఎమ్మెల్యే కెఈ శ్యాంబాబు చొరవతో గ్రామ పంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ నరసింహుడు ఆద్వర్యంలో సోమవారం తాగునీటి ఫిల్టర్‌బెడ్ మరమత్తులు చేయించారు. పట్టణ ప్రజల తాగునీటి కష్టాలను తీర్చేందుకు ఈ ఫిల్టర్ బెడ్‌ల మరమత్తులు చేయడం జరిగిందని అధికారులు తెలిపారు. ఇకపై కొళాయిల నుండి వస్తున్న నీరు స్వయంగా తాగడానికి ఉపయోగపడుతుందన్నారు. శాశ్వత నీటి సమస్యను పరిష్కరించే దిశగా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రజలకు తాగునీటిని సక్రమంగా అందించేందుకు కృషి చేస్తామన్నారు.

## పుట్టిన బిడ్డకు ముర్రుపాలు తప్పకుండా ఇవ్వాలి



**నందికొట్కూరు,ఆగష్టు 5,ప్రభాతవార్త:** పుట్టిన బిడ్డకు గంటలోపు తల్లి ముర్రుపాలు ఇవ్వాలని ఇవి వ్యాధి నిరోధక శక్తిని ఇస్తాయని ఎ.సి.డి.పి.ఓ. మంగవల్లి తెలిపారు. సోమవారం ప్రపంచ తల్లి పాల వారోత్సవాల సంధర్భంగా ఏ.బి.యం.పాలెంలో ర్యాలీ చేసి 17వ అంగన్వాడీ కేంద్రంలో తల్లులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతు ప్రతి తల్లి తన బిడ్డకు క్రమం తప్పకుండా పాలు ఇవ్వడం వలన బిడ్డలు సంపూర్ణ ఆరోగ్య వంతులుగా ఎదుగుతారని తల్లులకు పలు సలహాలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ ఆశీర్వాదమ్మ, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లు, గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు.

## శ్రీశైలం నక్షత్రవనం పనుల నాణ్యతను నిగ్గు తెల్చాలి



**శ్రీశైలంప్రాజెక్టు,ఆగస్టు,05,ప్రభాతవార్త :** శ్రీశైలక్షేత్రంలో జరిగిన నక్షత్రవనం పనులపై దేవదాయ ఉన్నాతాదికారులు చొరవచూపి క్యాలీటి ఆండ్ క్వాంటిటి కంట్రోల్ ఆధికారులతో నాణ్యత ఎంతన్నది నిగ్గు తెల్చాలని శ్రీశైలం మండలం బిజెపి మండల ఆధ్యక్షులు మాయాలూరి వెంకటేశ్వర్లు అధికారులను కోరారు.సోమవారంనాడు ప్రభాతవార్త లో శ్రీశైలం నక్షత్రవనం పనుల్లో...నాణ్యతకు తూట్లు అన్న కథనంకు స్పదించిన ఆయన ప్రభాతవార్తతో చరవాణిలో మాట్లడుతూ 2019వ సంవత్సరంలో నక్షత్రవనం రూపుదిద్దికునేందుకు అప్పట్లో శ్రీశైలం వచ్చిన ఆర్.ఎస్.ఎస్. అధినేత మొహన్ భగవత్ వారి చేతుల మీదుగా ప్రారంబించడం జరిగిందని అన్నారు.అంతటి పెద్ద వ్యక్తుల చేతుల మీదుగా ప్రారంభంనకు నోచుకున్న నక్షత్రవనం పనులు అసంపూర్తిగా,నాణ్యత లొపించే విధంగా ఉన్నప్పుడు దేవస్థానం ఆధికారులు బిల్లులు చెల్లించడం సరికాదని,అవీనితి కార్యక్రమాలు చేస్తుంటే చూస్తూ ఊరుకోదు బారతీయ జనతాపార్టి అని అన్నారు. వాటిపై ఉన్నాతాధికారులు విచారణ జరపి భాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

## ఉపాధి పనులను పకడ్బందీగా చేపట్టాలి



**పెద్దకడుబూరు,ఆగస్టు 5,ప్రభాతవార్త :** మండలంలో వివిధ గ్రామాల్లో అమలవుతున్న ఉపాధి హామీ పనులను పకడ్బందీగా చేపట్టాలని పనులకు వచ్చే కూలీలకు పనికి తగ్గ వేతనం అందించాల్సిన భాధ్యత టెక్నికల్ అసిస్టెంట్,ఫీల్డ్ అసిస్టెంట్‌లపై ఉందని టిడిపి నేత నరవ రమాకాంత్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రమైన పెద్దకడుబూరులో కొత్తగా మంజూరైన ఉపాధి పనులను ఆయన ప్రారంభించారు. పనులకు హాజరైన కూలీలతో కొంతసేపు మాట్లాడి ఉపాధి పనులు అందుతున్న వేతనాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఎవరు కూడా దూర ప్రాంతాలకు వలసలు పోకుండ సొంత గ్రామాల్లో జరిగే ఉపాధి పనులకు వెళ్లాలని ఆయన కూలీలను కోరారు. జాబ్‌కార్డు ఉన్న ప్రతిఒక్కరికి ఉపాధి పనులు కల్పించాలని మస్టర్లలో పనులకు వచ్చే వారివి మాత్రమే హాజరు వేయాలని అలాకాకుండ పనులకు రాని వారిని కూడా హాజరు వేస్తే పనికి వచ్చే వాళ్లకి అన్యాయం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఏపిఓ ఖాదర్ భాషా, టిడిపి నాయకులు మీసేవ ఆంజనేయులు,భాష,రాజు,సుధాకర్,హనుమన్న,రంగస్వామి,తోక వీరాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## తహశీల్దార్‌ను కలిసిన వడ్డే సంఘం జిల్లా అధ్యక్షులు ఈశ్వరప్ప



**పత్తికొండ,ఆగస్టు 5,ప్రభాతవార్త :** పత్తికొండ తహశీల్దార్ వెంకటలక్ష్మిని వడ్డే సంఘం జిల్లా అధ్యక్షులు,మాజీ సర్పంచ్ ఈశ్వరప్ప సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు. వడ్డెరులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని తహశీల్దార్‌ను కోరారు.

## ఆత్మహత్యకు గల కారకులను కఠినంగా శిక్షించాలి

:-వైసిపి యువజన నాయకులు ప్రదీప్‌రెడ్డి



**రచ్చుమర్రి(మంత్రాలయం),ఆగస్టు 5,ప్రభాతవార్త:** మంత్రాలయం మండలం మాధవరం పోలిస్ స్టేషన్ పరిధిలోని రచ్చుమర్రి గ్రామ సమీపంలో ఉన్న మోడల్‌స్కూల్ బాలికల హాస్టల్‌లో సుంకేశ్వరి గ్రామానికి చెందిన 10వ తరగతి చదువుతున్న కురువ పార్వతి ఆత్మహత్యకు గల కారకులను గుర్తించి కఠినంగా శిక్షించాలని వైసిపి యువజన నాయకులు వై.ప్రదీప్‌రెడ్డి డిమాండ్ చేశారు.సోమవారం ఎంఎల్‌ఏ వై.బాలనాగిరెడ్డి ఆదేశాల మేరకు స్థానిక మోడల్‌స్కూల్ బాలికల హాస్టల్‌లో ఆత్మహత్య చేసుకున్న విధ్యార్థిని మృతదేహాన్ని పరిశీలించారు.విధ్యార్థిని ఆత్మహత్య చేసుకుందా లేకఎవరైనా హత్యచేశారా అన్నకోణంలో అధికారులు విచారణ చేయాలన్నారు.విచారణలో దోషులుగా తేలినవారిని కఠినంగా శిక్షించాలన్నారు.అనంతరం విధ్యార్థిని కుటుంబ సభ్యులకు రూ.10,000ఆర్థిక సహాయం చేశారు.విధ్యార్థిని కుటుంబానికి అండగా ఉంటామని ప్రదీప్‌రెడ్డి సెలవిచ్చారు.వీరివెంట వైసిపి మండల కన్వీనర్ భీంరెడ్డి,సుంకేశ్వరి సర్పంచ్ ముక్కరన్న,నాయకులు కురువ శ్రీనివాసులు తదితరులు ఉన్నారు.

## హొళగుందకు విద్యార్థి బస్సును ఏర్పాటు చేయాలని వినతి



**ఆదోనిలీగల్, ఆగస్టు05, ప్రభాతవార్త;** హొళగుంద, హెబ్బటం, ఇంగళదహాల్, నాగనాథనహళ్లి గ్రామాల విద్యార్థులకు బస్సులు లేక రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారని, విద్యార్థి బస్సు సౌకర్యాన్ని కల్పించాలని బీడీఎస్‌ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ పగడాల రమేష్ అన్నారు. ఈ మేరకు సోమవారం సబ్‌కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ప్రజా ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమంలో సబ్‌కలెక్టర్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల కళాశాలలు, పాఠశాలల సమయాలకు బస్సు సౌకర్యాన్ని కల్పించాలన్నారు. బస్సు లేకపోవడంతో వారు తరగతులను కోల్పోతున్నారని చెప్పారు. ఇందుకు స్పందించిన సబ్‌కలెక్టర్ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీడీఎస్‌ఎఫ్ నాయకులు భీరప్ప, కొండయ్య, తారకరామ్, విజయ్‌కుమార్, హుసేన్, శశీంద్ర, రంగస్వామి, శివకోటి, సాయిప్రసాద్, ఆది, ఇక్బాల్, విరుపాక్షి, శ్రీకాంత్, విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి టీజీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఏపీ బ్రహ్మణ సంక్షేమ సమాఖ్య



**కర్నూలు విద్య, ఆగష్టు 5, ప్రభాతవార్తః** మంత్రి టీజీ భరత్‌కు ఆంధ్రప్రదేశ్ బ్రహ్మణ సంక్షేమ సమాఖ్య జన్మదిన దిన శుభాకాంక్షలు తెలిపింది. సోమవారం గో రక్షణశాలలో జరిగిన పరి శ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ జన్మదిన వేడుకల్లో ఆంధ్రప్రదేశ్ బ్రహ్మణ సంక్షేమ సమాఖ్య తరుపున రాష్ట్ర అధ్యక్షులు ఎన్ వెంకటరామరాజు శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి టీజీ భరత్‌కు వేదపండితుల ఆశీర్వాదంలతో దీవించినట్లు రామరాజు తెలిపారు.

## లారీ డ్రైవర్ అజాగ్రత్త వల్ల ఆరుమందికి గాయాలు



**దేవనకొండ,ఆగస్టు 5,ప్రభాతవార్త :** లారీ డ్రైవర్ అజాగ్రత్త వల్ల ఆరుమందికి గాయాలైన సంఘటన మండల పరిధిలోని కరివేముల గ్రామ సమీపాన సోమవారం చోటు చేసుకుంది. సిఐ కె శ్రీనివాసులు తెలిపిన వివరాల మేరకు ఇలా వున్నాయి. హైదరాబాద్‌కు చెందిన మదన్‌మోహన్ కుటుంబ సభ్యులతో కలిసి తమ సొంత టిఎస్07ఈఎం 3745అను నంబరు గల కారులో గోకర్ల దేవాలయ దైవదర్శనాన్ని ముగించుకుని తిరిగి కర్నూలు వైపు వస్తుండగా కరివేముల గ్రామ సమీపాన ఎదురుగా కర్నూలు వైపు నుండి కెఏ 34సి 3842అను నంబరు గల లారీ డ్రైవర్ అజాగ్రత్త,అతివేగంగా నడపుతూ కారును ఢీకొట్టడం జరిగింది. దీంతో కారులో ఉన్న ఆరుమంది గాయాలపాలయ్యారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తామన్నారు.

## వక్ఫ్‌బోర్డు స్వయంప్రతిపత్తిని హరించేందుకు కేంద్రం కుట్ర

:- కాంగ్రెస్ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి ఎం అమానుల్లా



**హొళగుంద,ఆగస్టు 5,ప్రభాతవార్త :** వక్ఫ్‌బోర్డు స్వయంప్రతిపత్తిని హరించేందుకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కుట్ర చేస్తుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి ఎం అమానుల్లా విమర్శించారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ముస్లింలను 2వ తరగతి పౌరులుగా మార్చేందుకు చేస్తుందని హిందుత్వ ఏజెండాలో భాగంగా ముస్లింల భూ యాజమాన్య హక్కులను హరించేందుకు సిద్ధమైందని విమర్శించారు. ఇందుకోసం వక్ఫ్‌బోర్డులపై గురి పెట్టిందన్నారు. వక్ఫ్‌బోర్డు ఆస్తులు స్వాధీనం చేసుకోవడానికి 40వ సవరణ చట్టం శుక్రవారం క్యాబినెట్ ఆమోదం తెలిపిందని ఆయన అన్నారు. ఇలాంటి చట్టాల ద్వారా వక్ఫ్‌బోర్డు ఆస్తులను తమ సొంతవిగా చెప్పుకునేందకు వీలులేకుండా మోడీ ప్రభుత్వం ఇలాంటి చట్టాన్ని తెచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో విద్యార్థులకు మధ్యాహ్నభోజన పథకాన్ని పునఃప్రారంబించాలి

-పి ఎస్ యు ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరుకు ఫిర్యాదు



**కర్నూలు విద్య, ఆగష్టు 5, ప్రభాత వార్తః** జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్నభోజన పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం తిరిగి యధావిధిగా పునఃప్రా రంబించాలని ప్రగతిశీల విద్యార్థి సంఘం (పిఎస్‌యు) జిల్లా అధ్యక్షులు కార్యదర్శి అయ్యన్న,సురేష్ సోమవారం ప్రజావేదికలో కర్నూలు స్పెషల్ కలెక్టరు చిరంజీవి, డివిఈఓ పరమేశ్వర్‌రెడ్డికి వినతిపత్రాన్ని అందజేశారు. ఈకార్యక్రమాని ఉద్దేశించి వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం జూనియర్ కళాశాలల్లో 472 జూనియర్ కళాశాలలు, జిల్లా వ్యాప్తంగా 21 పైగా జూనియర్ ఎయిడెడ్ కళాశాలలు నడుస్తున్నాయని 2018 ప్రభుత్వం జూనియర్ కళాశాలల్లో విద్యార్థులకు అప్పటి టిడిపి ప్రభుత్వం మధ్యాహ్నభోజన పథకాన్ని ప్రవేశపెట్టారని తద్వారా ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చేరే విద్యార్థుల సంఖ్య పెరిగిందని అలాగే దూర ప్రాంతాల విద్యార్థులకు ఎంతో ఉపయోగపడిందని కానీ ఆ తరువాత వచ్చిన 2019లో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మధ్యాహ్నభోజన పథకాన్ని అపేశారని విద్యార్థులకు తీవ్ర ఆటంకం, ఇబ్బందులకు గురయ్యారని ప్రభుత్వం జూనియర్ కళాశాల్లో ఎక్కువగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులు పేద, బడుగు, బలహీనవర్గాల విద్యార్థులు ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చదువును అభ్యసిస్తున్నారని కావునా రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తక్షణమే స్పందించి ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో విద్యార్థులకు తిరిగి మధ్యాహ్నభోజన పథకాన్ని పునఃప్రారంభించాలి. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చదివే విద్యార్థుల సంక్షేమానికి తోడ్పాటు ఇవ్వాలని వారు తెలిపారు. లేనిపక్షంలో విద్యార్థులను కలుపుకొని దశలవారిగా ఉద్యమాలు చేపడతామని తెలిపారు. ఈకార్యక్రమంలో నాయకులు వెంకి పాల్గొన్నారు.

## ఎస్సీవర్గీకరణ రాజ్యాంగ విరుద్ధం

-కలెక్టరేట్ ఎదుట ధర్నా...నిరసన కార్యక్రమం



**నంద్యాల విద్య, ఆగష్టు 5, ప్రభాతవార్తః** ఎస్సీవర్గీకరణ రాజ్యాంగానికి విరుద్ధమని మాల మహానాడు జాతీయ నాయకుల పిలుపుమేరకు సోమవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా, నిరసన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో రాష్ట్ర మాల మహానాడు రాష్ట్ర గౌరవ అధ్యక్షులు మేకల లింగస్వామి మాట్లాడుతూ 2004 సంవత్సరంలో నవంబర్‌లో సుప్రీంకోర్టు ఇచ్చిన ధర్మాసనం తీర్పు ఎస్సీవర్గీకరణకు వ్యతిరేకం. ఎస్సీ వర్గీకరణ అనునది రాజ్యాంగంలోని 341 ఆర్టికల్‌ను మాత్రమే సవరించి వర్గీకరణ చేయాల్సి వుందని పేర్కొన్నారు. ఎస్సీవర్గీకరణ అన్నది రాజ్యాంగంలోని 341 ఆర్టికల్‌కు వ్యతిరేకం అన్నారు. 341 ఆర్టికల్ అనునది అనుసరించకుండా ఎస్సీవర్గీకరణ చేయడం అన్నది అవాస్తవికతకు అద్దం పడుతుందన్నారు. దేశంలోని ఇతర రాష్ట్రంలో చమ్మర్లు/ మాదిగ వర్గీయులు రాజ్యాంగంలోని ఆర్టికల్ ద్వారా అత్యధిక లబ్ధిపొందుతున్నారని పేర్కొన్నారు. మాల మాదిగలలో సామాజిక ఆర్థిక అంతరాలు సమసిపోవాలంటే రాజ్యాంగం సూచించిన విధంగా పార్లమెంటులో చట్టం చేయాల్సి ఉన్నది. పార్లమెంటు ద్వారా సూచించే చట్టమే పరిష్కార సరైన మార్గం కానీ సుప్రీం కోర్టులోని ధర్మాసనం సూచించిన తీర్పు న్యాయవంతం కాదన్నది మా వాదనాన్ని పేర్కొన్నారు. అంతరాలు తొలగాలి అంటే శాశ్వత పరిష్కారంను ప్రభుత్వాలు సరైన దిశ నిర్ధేశాన్ని చూపించాలి కానీ అంతరాలకు మరింత అజ్యం పోసే ప్రభుత్వాలు మోసపూరిత తీర్పులు ఇప్పించడానికి ప్రభుత్వాలు ప్రభావితం చేయడమే మోసపూరిత కుట్ర తప్ప ఎస్సీవర్గీకరణకు ఇదే సరైన పరిష్కారం కాదన్నారు. ఈధర్నా నిరసన కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లం రాజకుమార్, ఉపాధ్యక్షులు పెరిమాళ్ళ రాముడు, నాయకులు రాజశేఖర్, రాష్ట్ర అధ్యక్షులు చెన్నయ్య, జిల్లా అధ్యక్షులు అన్నపురెడ్డి దేవదాస్ భీమవరం, రాష్ట్ర మహిళా నాయకురాలు గుర్రం లక్ష్మి, రాయలసీమ అధ్యక్షులు మేకల వెంకట్, ఉపాధ్యక్షులు మల్లె ఎలిషా, పెరుమాళ్ళ కేశవులు, చింతలయ్య, భీమార్జున, అనిత రావు,రాఘవేంద్ర, మేకల వెంకట్, దామరేకుల ఇస్సాక్‌లు పాల్గొన్నారు.

## విస్తృతంగా పంటనమోదు



**పత్తికొండ,ఆగస్టు 5,ప్రభాతవార్త :** మండలంలో పంటనమోదు కార్యక్రమం విస్తృతంగా జరుగుతుంది. సోమవారం మండలంలోని పుచ్చకాయలమాడ, రామచ ంద్రాపురం గ్రామాలలో పత్తి,వేరుశనగ,కంది, ఆముదం,ఉల్లి,టమోటా పంటలను వ్యవసా య,ఉద్యాన శాఖ అధికారులు సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయ విస్తరణ అధికారి రియాజ్ భాషా మాట్లా డుతూ ప్రతిఒక్క రైతు తమ పంటలను పంటనమోదు చేసుకోవాలని సూచించారు. విఏఏలు శ్రీనాథ్,లక్ష్మీనారాయణ,మల్లేష్,ఉద్యాన శాఖ ఎంపిఈఓ వేణు,ఏపిఎంఐపి ఖాజా,రైతులు పాల్గొన్నారు.

## పెద్దకడుబూరు తహశీల్దార్‌గా శ్రీనాథ్ బాధ్యతల స్వీకరణ



**పెద్దకడుబూరు,ఆగస్టు 5,ప్రభాతవార్త :** పెద్దకడుబూరు మండల తహశీల్దార్‌గా శ్రీనాథ్ సోమవారం తహశీల్దార్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న తహశీల్దార్ సురేష్‌బాబు సొంత జిల్లాకు బదిలీపై వెళ్లారు. అంతకుముందు తహశీల్దార్ శ్రీనాథ్ ఆదోని సబ్ కలెక్టర్ శివనారాయణశర్మను మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం కొత్తగా పెద్దకడుబూరు కార్యాలయానికి వచ్చిన తహశీల్దార్ శ్రీనాథ్‌కు డిప్యూటీ తహశీల్దార్ మహేష్ కుమార్,ఆర్ఐ మహేష్,విఆర్‌ఓలు,కంప్యూటర్ ఆపరేటర్లు, కార్యాలయ సిబ్బంది తదితరులు పుష్పగుచ్చాలతో స్వాగతం పలికారు. తదనంతరం తహశీల్దార్ శ్రీనాథ్ విలేకర్లతో మాట్లాడుతూ రెవెన్యూ శాఖలో దీర్ఘకాలికంగా నెలకొన్న సమస్యలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని రైతుల సమస్యలపై ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. కార్యాలయంలో పనిచేస్తున్న సిబ్బంది ప్రజలకు జవాబుదారీగా పనిచేయాలన్నారు. మండలంలో వివిధ గ్రామాల్లో రైతులకు భూ సమస్యలు ఉంటే నేరుగా తన దృష్టికి తీసుకురావాలని ఆయన కోరారు.

## మిడుతూరు తహసీల్దార్‌గా శ్రీనివాసులు



**మిడుతూరు, ఆగస్టు05, ప్రభాతవార్త;** మిడుతూరు మండల తహసీల్దార్‌గా శ్రీనివాసులు సోమవారం బాధ్యతలు చేపట్టారు. అనంతరం తహసీల్దార్ రెవెన్యూ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ మండల కన్వీనర్ కాతా రమేష్‌రెడ్డి తహసీల్దార్‌కు మర్యాదపూర్వకంగా పూలబొకే అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. గడివేముల మండల తహసీల్దార్‌గా ఉన్న శ్రీనివాసులు ఇటీవల బదిలీల్లో భాగంగా మిడుతూరులో బాధ్యతలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు లక్ష్మినారాయణ, డిప్యూటీ తహసీల్దార్ షనవాజ్, ఆర్ఐలు సుప్రియ, మహ్మద్‌హుసేన్, మండల సర్వేయర్ కృష్ణ, వీఆర్వోలు, సర్వేయర్లు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## కొత్తపల్లి తహశీల్దార్‌గా ఉమా రాణి బాధ్యతలు



**కొత్తపల్లి, ఆగష్టు 5, ప్రభాతవార్తః** కొత్తపల్లి మండల తహశీల్దార్‌గా ఉమారాణి బాధ్యతలు స్వీకరించారు. గతంలో సార్వత్రిక ఎని ్నకల విధుల్లో భాగంగా ఆత్మకూరు తహశీల్దార్‌గా విధులు నిర్వర్థిస్తున్న ఈమెను చిత్తూరు జిల్లా కూడేరు మండల తహశీల్దార్‌గా బదిలీ చేశారు. ప్రస్తుత ప్రభుత్వం ఆమెను సొంత జిల్లాకు రప్పించే క్రమంలో అక్కడి నుంచి కొత్తపల్లి తహశీల్దార్‌గా బదిలీ అయ్యారు. ఈమె సోమవారం స్థానిక తహశీల్దా ర్ కార్యాలయంలో బాధ్యతలు స్వీరించారు. ఆమెకు పలువురు అధికారులు, నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

## నందికొట్కూరు తహసిల్దార్‌గా బి.శ్రీనువాసులు



**నందికొట్కూరు,ఆగష్టు 5,ప్రభాతవార్త:** నందికొట్కూరు మండల తహసిల్దార్‌గా బి.శ్రీనువాసులు సోమవారం పదవి భాధ్యతలు చేపట్టారు. ఎన్నికల అనంతరం చేపట్టిన సాధారణ బదిలీలలో భాగంగా బ్రహ్మంగారి మఠం కడప జిల్లా నుండి ఇక్కడికి బదిలిపై వచ్చారు. గతంలో ఇక్కడ పని చేసిన తహసిల్దార్ దామోదర్‌రెడ్డి కడప జిల్లాకు బదిలి అయ్యారు. నూతనంగా భాధ్యతలు చేపట్టిన తహసిల్దార్‌ను కార్యాలయ సిబ్బంది ఆర్.ఐ. సర్వేయర్, వి.ఆర్.ఓ.లు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందజేశారు.

## జవాబుదారీతనంతో ఆర్జీల పరిష్కారం



**కర్నూలు మున్సిపల్, ఆగష్టు 5, ప్రభాతవార్తః** ప్రజాఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా వచ్చే ఆర్జీలను అత్యంత పారదర్శకంగా జవాబుదారీతనంతో పరిష్కరించాలని సంబంధిత అధికారులను నగర పాలక కమిషనరు రామలింగేశ్వర్ అదేశించారు. సోమవారం నగర పాలక కారా ్యలయంలో నిర్వహించిన ప్రజాఫిర్యాదుల పరిష్కార కార్యక్రమానికి 11 ఆర్జీలువచ్చాయని వాటి పరిష్కారానికి తక్షణమే చర్యలు తీసుకోవాలని అధికారులను కమిషనరు అదేశించారు. అదేవిధంగా టీడ్కో ఇళ్ళకు అనర్హ ్లు అయినందున తాము చెల్లించిన నగదురీఫండ్ చేయాలని పలువురు కోరారు. ఇళ్లు అప్పగించనందున తమ బ్యాంకు ఖాత నుంచి ప్రతినెల నగదు కట్‌అవుతుందని పలువురు ఫిర్యాదు చేశారు. సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సాధ్యమయినంత త్వరగా పరిష్కరిస్తామని కమిషనరు పేర్కొన్నారు. ప్రజాసమస్యల పరిష్కారవేదికలో వచ్చిన కొన్ని వినతులు తమ కాలనీలో అసంపూర్తిగా ఉన్న రహదారి, మురికికాల్వల పనులు పూర్తిచేయాలని బాలాజీనగర్‌కు చెందిన స్థానికులు ఆబ్రహం లింకన్, సుధారాణి, అపూర్వశిల్పారామం కాలనీకిచెందిన ఆర్ జయరాజు, నరసన్నలు ఎం గోపాల్, రాంనగర్‌కు చెందిన శ్రీరాములు ఆర్జీలు అందించారు. చెక్‌పోస్ట్ సమీపంలో జోహరాపురం రహదారి పార్కు స్థలాన్ని అన్యాక్రాంతం కాకుండా చూడాలని బిజెపి నాయకులు ఎం రాంమోహన్‌రెడ్డి ఫిర్యాదు చేశారు.పెద్దపాడు రహదారి బృందావనం కాలనీ నదు వీధి దీపాలు లేవని స్థానికులు శ్రీనివాసమూర్తి ఫిర్యాదు చేశారు.

## డిగ్రీ పరీక్ష పేపర్ల ముల్యాంకనాన్ని త్వరగా పూర్తిచేయాలి



**కర్నూలు విద్య, ఆగష్టు 5, ప్రభాతవార్తః** రెండవ మరియు నాల్గవ సెమిస్టర్ డిగ్రీ పరీక్షల పేపర్ల మూల్యాంకనాన్ని త్వరగా పూర్తిచేస్తే సకాలంలో ఫలితాల విడుదలకు అవకాశం ఉంటుందని రాయలసీమ యూనివర్శిటి వైస్ ఛాను ్సలర్ ఆచార్య ఎన్‌టికె నాయక్ తెలిపారు. కర్నూలు బి క్యాంపులోని ప్రభుత్వ బిఇడి కళాశాలలో జరుగుతున్న డిగ్రీత పరీక్షల మూల్యాంకన కేంద్రాన్ని ఆయన సోమవారం తనిఖీ చేశారు. త్వరలో పీజీ ప్రవేశాల కౌన్సిలింగ్ ప్రారంభం కానున్న నేపథ్యంలో విద్యార్థుల మేలు కోసం ఫలితాలు త్వరగా ప్రకటించేందుకు వీలుగా మూల్యాంకనం పూర్తిచేయాలని అదేశించారు. అధ్యాపకులంతా త్వరితగతిన వర్శిటి నియమ నిబంధనలు అనుసరించి ప్రతి ఒక్క అధ్యాపకుడు మూల్యాంకనాన్ని పూర్తిచేయాలన్నారు. అదేసమయంలో అండర్ వాల్యుయేషన్ లేదా ఓవర్ వాల్యుయేషన్‌లకు తావులేకుండా పకడ్బందిగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అర్హత గల ఏ ఒక్క విద్యార్థికి నష్టం కలుగకుండా చూడాల్సిన బాధ్యత అధ్యాపకులపై ఉందన్నారు. ఈదిశగా కృషిచేసి రెండు, నాల్గు సెమిస్టర్ ఫలితాలు త్వరగా విడుదలకు సహకరించాల్సిందిగా ఆయన అధ్యాకులకు సూచించారు. ఈకార్యక్రమంలో వర్శిటి రిజిస్ట్రార్ డా.ఎస్ వెంకటేశ్వర్లు, క్యాంపు అఫీసరుగా వ్యవహరిస్తున్న బిఈడి కళాశాల ప్రిన్సిపాల్ డా.ఆదినారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వెలుగోడు మండల తహశీల్దార్‌గా శ్రీనివాస గౌడ్



**వెలుగోడు, ఆగష్టు 5, ప్రభాతవార్తః** వెలుగోడు మండల తహశీల్దార్‌గా శ్రీనివాస గౌడ్ పదవి బాధ్యతలు చేపట్టారు. సోమవారం ఆయన మాట్లాడుతూ తిరుపతి జిల్లా పుత్తూరు మండలం (అర్బన్)లో విధులు నిర్వహిస్తున్న తను వెలుగోడు మండలానికి తహశీల్దార్‌గా వచ్చానని తెలిపారు. ఇది ఇలా ఉండగా వెలుగోడు మండల ఉప తహశీల్దార్‌గా శ్రీనివాసగౌడ్ విధులు నిర్వహించి ఉమ్మడి అనంతపురం జిల్లాలో కదిరి డివిజన్ తలుపుల మండలానికి తహశీల్దార్‌గా నియమింపబడినట్లు తెలిపారు. అనంతరం పాణ్యం తహశీల్దార్‌గా ఎన్నికల కొరకు వచ్చి పుత్తూరుకు వెళ్లి వచ్చినట్లు తెలిపారు.

## ప్రజా సమస్యల పరిస్కారముపై అధికారులు దృష్టించండి



**నంద్యాల, అగస్టు 5,ప్రభాతవార్తప్రతినిధి :** ప్రజా సమస్యల పరిసా ్కర మును వేగవంతము చేయాలని డిఆర్‌ఓ పద్మజ జిల్లా స్థాయి అదికారులను అదేశించారు. సోమవారము కలెక్టరేట్లఓని సెంటినరీ హాల్‌లో పబ్లిక్ గ్రీవెనుప్స్ రిడ్రసెల్ సిస్టం(పిజిఆర్‌యస్) కార్యక్రమంలో పాల్గొని జిల్లాఒని వివిద ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి అర్జిలను స్వీకరించారుఈ సందర్భముగా జిల్లా రెవెన్యూ అదికారి పద్మజ మాట్లాడుతూ ప్రజల నుంచి వచ్చిన అర్ ్జలపై ప్రత్యేక దృష్టి సారించయిత్వరితగతిన పరిస్కరించేందుకు ప్రత్యేక చొరవ చూపాలన్నారు. జిల్లాలోని అయా శాఖల అదికారులకు సంబందించిన సమస్యలను తెలియజేస్తు గడువులోపు పరిస్కరించే విదముగా చర్యలు తీసుకోవాలన్నారు. ఎట్టి పరిస్థితిలోనూ బియాండ్‌ఎస్ఎల ఏలోకి వెళ్లకుండా చూడాలన్నారు. వచ్చిన అర్జిలను ఎప్పటికప్పుడు పరిష్కరించి అర్జిదారులను సంతృప్తి పరిచేలా చూడాలని అమె అదికారులకు సూచించారు. **పారిశుద్యనికి టోలం ఫ్రీ నెంబరు 7993812160** గ్రామీణ ప్రాంతాలలో పారిశుద్య పనులకు అదిక ప్రాదాన ్యత ఇవ్వాలని డిఆర్‌ఓ పద్మజ సిబ్బందిని అదేశించారు.స్వచ్చ బారత స్వచ్చ అంద్రలో బాగంగా పట్టణ గ్రామీణ ప్రాంతాలలో పారిశుద్య పనులు ముమ్మరంగా చేపట్టి పరిశుబ్రంగా ఉంచేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. మురికి కాల్వలను పరిశుబ్రం చేస్తూ డ్రైనేజి వ్యవస్థను చక్కగా పని చేసేలా చర్యక్లఉ తీసుకోవాలన్నారు.న ప్రతి శుక్రవారము డ్రైడేను పాటించి క్లోరినేట్ చేసిన నీటినే సరఫరా చేయాలన్నారు. గ్రామీణాబివృద్దిని సామాజిక బాద్యతగా తీసుకుని పనులు చేపట్టాలన్నారు. పారిశుద్యానికి సంబందించిన జిల్లా స్థాయి కంట్రోల రూమ్ ఏర్పాటు చేశామన్నారు. పారిశుద్యం మరియు తాగు నీరు సమస్యలపై టోల్ ఫ్రీ నెంబరు 7993812160కి పోన్ చేసి పారిశుద్య సమస్యలపై ఫిర్యాదులు ఇవ్వవచ్చున్నారు.

**పిజిఆర్‌ఎస్‌కు 182 దరఖాస్తులు :**

**జిల్లా నలుమూల నుండి వచ్చిన కొన్ని వినతులు**

1 రుద్రవరము మండలగ్రామ వాస్తవుడు అబ్దుల్‌రెహమాన్ ఉపాది పనులు చేసినా మూడ నెలల నుండి అకౌంటులో డబ్బులు జమ అవ్వటము లేదని కరువు పని వేతానాలను జమ చేయాలని కోరుతూ జిల్లా రెవెన్యు అదికారికి దరఖాస్తు సమర్పించుకున్నారు. 2బండి అత్మకూరుమండలంబి.ఓడూరు గ్రామానికి చెందిన ఏసుదాసు తన ఇంటి ఖాలీ స్థలంలో వెంకటేశ్వర్లు అనే వ్యక్తిసిసిరోడ్డును అను కుని బాత్‌రూమ్ నిర్మించుకున్నారని అ స్థలం తనకు సంబందించినద ని చెప్పినా వినకుండా నిర్మించుకున్నాడని నా సమస్యను పరిస్కారిం చాలని కోరుతూ జిల్లా రెవెన్యూ అదికారికి దరఖాస్తు సమర్పిం చుకున్నారు. 3జూపాడుబంగ్లా మండలంలోని ఎస్ఎస్‌సి క్వార్టర్స్ లో కొన్ని రోజుల నుండి తీవ్ర నీట కొరత మరియు కరెంటు సమస్య ఉన్దని అ వీదిలో దాదాపు పది కుటుంబాలు నివాసముంటున్నామని నీరు కరెంటు కొరత వల్ల చాలా ఇబ్బందులు పడుతున్నామని సమస్యను పరిస్కారించాలని అర్ ్జ సమర్పించుకున్నారు ఇంకా ఈ కార్యక్రమంలో 182 మంది అర్జిదారులు తమ సమస్యల పరిస్కారమునకు జిల్లా కల్కెరుకు అర్జిలు సమర్పించుకున్నారు.

# చిన్నవంగటి బాదిత కుటుంబానాకి అండగా ప్రభుత్వం- యంయల్‌ఎ



**చాగలమర్రి,అగస్టు 5ప్రబాతవార్త :** చిన్నవంగలి గ్రామంలో మట్టి మిద్దెకూలి మృతి చెందిన బాదిత కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలిచిందని యంయల్‌ఎ భూమా అఖిలప్రియ అన్నారు. సోమవారుము చిన్న వంగటి గ్రామంలో మిద్దె కూలి మృతి చెందిన బాదిత కుటుంబాన్ని అమె పరామర్శించారు. ఈసందర్భముగా అమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రకటించిన బాదితురాలు ప్రసన్నకు రూ 10లక్షలు సంరక్షకురాలు సుబ్బమ్మరూ 2లక్షల చెక్కులను నంద్యాల అర్డిఓ మల్లికా ర్జునరెడ్డితో కలిసి చెక్కులను అంద చేశారు. అనంతరము అమె మాట్లాడుతూ బాదితురాలు ప్రసన్నకు తామంతదా కుటుంబ సభ్యులుగా ఉండగా ఉండి ఉన్నత చదువులు చదివించేందుకు దగ్గర ఉండి చూసు కుంటామన్నారు.గ్రామంలో జరిగిన విషాద సంఘటనపై స్పందించిన ముఖ్యమంత్రి చంద్రా బాబునా యుడు మంత్రి లోకేష్ జిల్లా కలెక్టరు రాజకుమారికి గ్రామ నియోజక వర్గం తరుపున కృతజ్ఞతలు తెలియ జేస్తున్నామని చెప్పారు. వర్షాకాల సందర్భముగా గ్రామాల్ల పాత మట్టి మిద్దెలల్లో నివసించే వారు అప్రమత ్తంగా ఉండాలని సూచించారు. మండలంలోని అదికారులు గ్రామాల్లో పురాతన మట్టి మిద్దెలు గుర్తించి వారికి నోటీసులు జారీ చేసి తగిన జాగ్రత్తలు తెలిమజేయాలన్నారు. అట్టి వారి ఇంటి నిర్మాణాలు చేపట్టేందుకు ప్రభుత్వం ద్వారా తగిన సహాయ సహకారులు అందిస్తామని అమె తెలిపారు. కార్యక్ర మంలో టిడిపి రాష్ట్ర మైనార్టి సెల్ ఉపాద్యక్షులు అన్సర్ భాష, మండల కన్వినరు లాయరు నరసిం హారెడ్డి,నరేంద్రరెడ్డి సంజీవరెడ్డి నర్శిరెడ్డి లక్ష ఇకాంతారెడ్డి శివరామిరెడ్డి లక్ష్మినారాయణరెడ్డి కొలిమి పుశేన్‌వళి, మౌలాళి, హనీఫ్, పల్లా నాగరాజు, జెట్టినాగరాజు, బ్రహ్మంశగ్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు,

## పిజిఆర్‌ఎస్ వచ్చిన అర్జీలను గడువు లోపు పరిష్కరించాలి..!

:- సబ్ కలెక్టర్ శివనారాయణశర్మ



**ఆదోని,,ఆగస్టు 5,ప్రభాతవార్త :** పిజిఆర్ఎస్ వచ్చిన అర్జీలను గడువులోపు పరిష్కారించాలని సబ్ కలెక్టర్ శివనారాయణశర్మ అన్నారు. సోమవారం సబ్ కలెక్టర్ కార్యాయలంలో పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రసెల్ సిస్టం-పిజిఆర్ఎస్ కార్యక్రమంలో పాల్గొని డివిజన్‌లోని ఆయా మండలాల నుంచి వచ్చిన ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ఆయా శాఖల అధికారులకు సంబంధించిన సమస్యలను తెలియజేస్తూ గడువులోపు నాణ్యతగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ బియాండ్ ఎస్ఎల్ఏలోకి వెళ్లకుండ చూడాలన్నారు. వచ్చిన అర్జీలను ఏ ఒక్క అధికారి నిర్లక్ష ్యం చేయకుండ ఎప్పటికప్పుడు పరిష్కరించి అర్జీదారులను సంతృప్తి పరిచేలా చూడాలని అధికారులకు సూచించారు. అనంతరం ప్రజల నుండి వచ్చిన వినతులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయపు పరిపాలనాధికారి కె వసుంధర,డిప్యూటీ ఇన్‌స్పెక్టర్లు ఆఫ్ సర్వేయర్ వేణు సూర్య,డిఎల్‌డిఓ నాగేశ్వరరావు,డిప్యూటీ డిఎంహెచ్‌ఓ సత్యవతి, ఆర్టీఓ నాగేంద్ర,గృహ నిర్మాణ శాఖ డిప్యూటీ ఇంజనీర్ రవికుమార్,తహశీల్దార్లు కుమారస్వామి,శ్రీనాథ్,ఉప తహశీల్దార్లు దీపా,పెద్దయ్య,వలిభాషా తదితరులు పాల్గొన్నారు.

## అసాంఘికశక్తుల ఆట కట్టిస్తా....

– నూతన సీఐ శ్రీరామ్



**ఆదోనిటౌన్, ఆగస్టు05, ప్రభాతవార్త;** శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటివారినైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదని, అసాంఘికశక్తుల ఆట కట్టిస్తానని నూతన సీఐ శ్రీరామ్ పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం ఆదోని వన్ టౌన్ పోలీస్‌స్టేషన్ నూతన సీఐగా శ్రీరామ్ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ పట్టణంలోని వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో అందరికీ అందుబాటులో ఉంటానని, ఏదైనా అన్యాయం జరిగినా అధైర్య పడకుండా ధైర్యంగా నా దృష్టికి తీసుకొస్తే న్యాయం చేస్తానని చెప్పారు. ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలు నిర్వర్తిస్తే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. రాజకీయాలు తన వద్ద చెల్లవన్నారు. బాధితులకు పూర్తిస్థాయిలో న్యాయం చేస్తానని చెప్పారు. తాను తిరుపతిలోని రెడ్ శాండిల్ టాస ్కఫోర్స్‌లో విధులు నిర్వహిస్తుండగా సాధారణ బదిలీల్లో భాగంగా ఆదోని వన్‌టౌన్‌కు రావడం జరిగిందన్నారు. ఇక్కడున్న సీఐ తేజమూర్తి కడపకు బదిలీ అయ్యారు. సీఐ శ్రీరామ్ గతంలో ఆదోని త్రీటౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఐదు నెలలపాటు సీఐగా పనిచేసి కర్నూలు తాలూకా పోలీస్‌స్టేషన్‌కు బదిలీ అయ్యారు. అక్కడి నుంచి అనంతపురం ఎస్పీ కార్యాలయంలో పనిచేసి, అనంతరం తిరుప తిలోని రెడ్ శాండిల్ టాస్క్‌ఫోర్స్ విభాగంలో పనిచేశారు. 2007 బ్యాచ్‌కు చెందిన శ్రీరామ్ ఎస్ఐగా అనంతపురంలో పనిచేశారు. 2018లో సీఐగా అనంతపురంలోనే పదోన్నతి పొంది అక్కడే పనిచేశారు.

## సబ్ కలెక్టర్ కార్యాలయ పరిపాలనాధికారిగా భాద్యతలు చేపట్టిన వసుంధర



**ఆదోని,,ఆగస్టు 5,ప్రభాతవార్త :** ఆదోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో నూతన కార్యాలయపు పరిపాలనాధికారిగా కె వసుంధర సోమవారం భాద్యతలు చేపట్టారు. సబ్ కలెక్టర్ కార్యాలయ పరిపాలనాధికారి శేషయ్య బదిలీపై వెళ్లడంతో ఆయన స్థానంలో వసుంధర నూతనంగా భాద్యతలు చేపట్టారు.

## మంత్రి టీజీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పలువురు ప్రముఖులు



**కర్నూలు హాస్పిటల్, ఆగష్టు 5, ప్రభాతవార్తః** రాష్ట్ర పరిశ్రమలు వాణిజ్య, ఫుడ్‌ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ పుట్టిన రోజు సందర్భంగా ప్రముఖులు ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. పాణ్యం ఎమ్మెల్యే గౌరుచరితారెడ్డి, కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి, సీనియర్ నాయకులు గౌరు వెంకటరెడ్డి, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు, సోమిశెట్టి నవీన్ టీజీ భరత్‌కు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు, స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు అధికారులు ఆయన్ను కలిశారు. కర్నూలుతో పాటు ఇతర జిల్లాలు పక్కనున్న తెలంగాణ రాష్ట్రం నుండి సైతం ఆయన అభిమానులు కర్నూలుకు తరలివచ్చి మంత్రి టీజీ భరత్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

## విబిఆర్‌కు 9.57 టిఎంసిల నీరు తరలింపు



**పాములపాడు, ఆగష్టు 5, ప్రభాతవార్తః** బానకచర్ల క్రాస్ రెగ్యులేటర్ నుంచి తెలుగు గంగ ఉప కాల్వ ద్వారా ఇప్పటి వరకు వరద జలాలను 9.57 టిఎంసిల నీటిని వెలుగోడు జలాశయానికి తరలించినట్లు తెలుగుగంగ ఎఈ దేవేంద్ర సోమవారం తెలిపారు. ప్రస్తుతం పోతిరెడ్డి పాడు హెడ్‌రెగ్యులేటర్ నుంచి శ్రీశైలం కుడిగట్టు ప్రధాన కాల్వ ద్వారా బానకచర్ల క్రాస్‌రెగ్యులెటర్ వద్దకు 25 వేల క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతుంది. క్రాస్ రెగ్యులేటర్ తెలుగుగంగ కాల్వలకు 16 వేల క్యూసెక్కులు, ఎస్ఆర్‌బిసి కాల్వకు 8 వేల క్యూసెక్కులు, కెసిసి ఎస్కేప్ చానల్ కాల్వకు 1000 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. ఇప్పటి వరకు ఎస్ఆర్‌బిసి కాల్వకు 4.5 టిఎంసిలు, కెసిసి ఎస్కేప్ చానల్ కాల్వకు 0.82 టిఎంసిల నీటిని తరలించినట్లు సంబంధిత అధికారులు వివరించారు.

## గోనెగండ్ల తహశీల్దార్‌గా కె.కుమారస్వామి

**గోనెగండ్ల ఆగష్టు 5 ప్రభాతవార్త :** గోనెగండ్ల మండల నూతన తహశీల్దార్‌గా కే కుమారస్వామి సోమవారం భాధ్యతలు స్వీకరించారు.ఆయన అన్నమయ్య జిల్లా రామచోటి నియోజకవర్గంలోని లక్కిరెడ్డిపల్లి మండలం నుంచి గోనెగండ్లకు బదిలీ అయ్యారు.అంతకు ముందు కర్నూల్లోని ఆస్పరి మండలం తహశీల్దార్‌గా పనిచేశారు.సార్వతిక ఎన్నికలలో అన్నమయ జిల్లాకు బదిలీ పై వెళ్లారు.అయితే గోనెగండ్లలో పనిచేస్తున్న పార్వతి చిత్తూరు జిల్లా కుప్పంకు బదిలీపై వెళ్లారు.బాధ్యతలు స్వీకరించిన కుమారస్వామి గ్రామాలలోని భూసమస్యలను పరిష్కరించేందుకు తమ కృషి చేస్తామని అన్నారు.మండల ప్రజలకు అందుబాటులో ఉంటామని తెలిపారు.

## శ్రీశైల మల్లన్నకు సహస్త్ర దీపార్చనలు



**శ్రీశైలంప్రాజెక్టు,ఆగష్టు05,ప్రభాతవార్త :** శ్రీశైలక్షేత్రంలో భ్రమరాంబ మల్లికార్జున స్వామివార్లకు సోమవారసేవలను శాస్త్రోక్తంగా నిర్వహించారు.రాత్రి ఉభయదేవాలయ ప్రాంగణంలోని పురాతన మండపంలో సా ్వమిఅమ్మవార్ల ఉత్స వమూర్తులకు సహస్రదీపార్చన జరిపారు.ముందుగా ఉత్స వరులకు ప్రత్యేక అర్చనలు,హారతి పూజలు జరిపి తదుపరి వెయ్యి దీపాలు వెలిగించి దీపార్చన నిర్వహించారు.అనంతరం ఉభయదేవాలయ ప్రాంగణంలో స్వామిఅమ్మవార్లకు వెండిరథోత్స వ సేవ జరిపారు.మల్లన్నకు అత్యంత ప్రీతికరమైన రోజుగా భావించే సోమవారం స్వామిఅమ్మవార్లకు శాస్త్రబద్దంగా దీపార్చన, వెండిరథసేవలు నిర్వహించడం ఆనవాయితి.ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈఓ డి.పెద్దిరాజు,అర్చకస్వాములు,వేద,ఆగమ పండింతులు పాల్గోనా ్నరు.

## శ్రీశైల మండలం తహశీల్దార్ బాధ్యతలు స్వీకరణ



**శ్రీశైలంప్రాజెక్టు,ఆగస్టు05,ప్రభాతవార్త :** శ్రీశైలం మండలం నూతన తహశీల్దార్‌గా సోమవారంనాడు కె.వి.శ్రీనివాసులు సుండిపెంట తహశీల్దార్ కార్యలయంలో భాధ్యతలను స్వీకరించారు.నంద్యాల కలేక్టరెట్‌లో విధులు నిర్వర్తిస్తున్న ఆయన బదిలీల్లో భాగంగా శ్రీశైలానికి రావడం జరిగింది.ఇక్కడ పనిచేస్తున్న తహశీల్దార్ గుర్రప్ప కడప జిల్లాకు బదిలీ కావడం జరిగింది. నూతనంగా భాధ్యతలు చేపట్టిన తహశీల్దార్ శ్రీనివాసులును విశ్రాత తహశీల్దార్ రాజేంద్రసింగ్ మరియు సిబ్బంది శాలువాలతో సత్కరించారు.ఈ సందర్బంగా తహశీల్దార్ మాట్లాడుతూ స్థానిక ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యల పరిస్కారంకు కృషి చేయడం జరుగుతుందని అన్నారు.సమస్యలపైన ఎవ్వరైన తమ నేరుగా కలువవచ్చునని తెలిపారు.మండలం వాసులందరు సహకరించాలని వారు కోరారు.